జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## వరంగల్

ములుగు - మహబూబాబాద్

జనగామ - జయశంకర్ భూపాలపల్లి - హన్మకొండ

ఆదివారం | 8 | మార్చి | 2026 • పేజీలు : 14




## 'తూర్పు'లో బీజేపీ, బీఆర్ఎస్‌కు భారీ షాక్

- 20వ డివిజన్ పరిధిలోని బీఆర్ఎస్, బీజేపీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరిక
- కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి కొండా సురేఖ



**వరంగల్ సిటీ, మార్చి 7 (ప్రజాజ్యోతి):** వరంగల్ తూర్పు నియోజకవర్గంలో బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు భారీ షాక్ తగిలింది. గ్రేటర్ వరంగల్ 20వ డివిజన్ పరిధిలో బీఆర్ఎస్, బీజేపీ పార్టీలలో సుదీర్ఘకాలంగా కొనసాగిన పలువురు నాయకులు ఆయా పార్టీలకు రాజీనామా చేసి, రాష్ట్ర అటవీ,

మిగతా 2 లో...




# మహిళల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

- మహిళా సంఘాలకు శాశ్వత భవనాలు
- సోలార్ విద్యుత్ ఉత్పత్తి ద్వారా మహిళా సంఘాలకు ఆదాయం వచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం
- ప్రతి స్త్రీ మహిళా సంఘాలలో చేరాలి
- రానున్న రోజులలో మహిళలకు నచ్చిన చీరలను పంపిణీ చేస్తాం
- రాష్ట్ర పంచాయతీ రాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** మహిళలను అన్ని రంగాలలో అభివృద్ధిచేయాలనేల క్ష్యంతో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని, ప్రతి స్త్రీ మహిళా సంఘాలలో చేరి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను పొంది ఆర్థికంగా ఎదగాలని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం ములుగు మండలం దేవగిరి పట్నం, కన్నాయిగూడెం, ఇంచర్ల గ్రామాలలో ఉపాధి హామీ పథకం 10 లక్షల రూపాయల నిధులతో మహిళ సమాఖ్య భవనాల నిర్మాణ పనులకు రాష్ట్ర మంత్రి సీతక్క శంకుస్థాపన చేశారు.అనంతరం దేవగిరిపట్నం ఇందిరమ్మ పథకం ద్వారా చింతలపూడి వినోద అనే లబ్ధిదారుల ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశ కార్యక్రమానికి

మిగతా 2 లో...





## సర్కార్ భూమికి బేరం.. అన్నారం లో లక్షల డీల్ బట్టబయలు..!

- సర్వే నం.489లో అక్రమ అమ్మకాలు..
- నిర్మాణాలపై కేసులు, కూల్చివేతలు..
- ఇది మొదలే ఇక జరిగేదంతా ముందే ఉంది అక్రమ నిర్వాహకులకు తహసిల్దార్ హెచ్చరిక

**పర్వతగిరి, మార్చి 07 (ప్రజాజ్యోతి):** పర్వతగిరి మండలం అన్నారం గ్రామంలో ప్రభుత్వ భూమిని లక్షల్లో అమ్ముకున్న వ్యవహారం బయటపడడంతో సంచలనం రేగింది. గ్రామంలోని సర్వే నెంబర్ 489లో ఉన్న ప్రభుత్వ భూమిని అన్నారం గ్రామానికి చెందిన పోస్టుమాస్టర్ మోటుపతుల సారంగ పాణి మరియు ఆడెపు యమేశ్వర్ అనే ఇద్దరు వ్యక్తులు వరుసగా రూ.4 లక్షలు, రూ.3 లక్షలకు విక్రయించినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ భూమిని కొనుగోలు చేసిన వ్యక్తులు అక్కడ నిర్మాణాలు

మిగతా 2 లో...





## పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయం.

- పేదల సొంతింటి కల ఇందిరమ్మ ప్రభుత్వంలో నెరవేరుతుంది.
- నూతన ఇందిరమ్మ గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు

**వర్ధన్నపేట మార్చి 07, ప్రజా జ్యోతి** వరంగల్ జిల్లా వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డుకి చెందిన బిక్కినేని అఖిల – వెంకట్రావు ల నూతన ఇందిరమ్మ గృహ ప్రవేశ కార్యక్రమంలో

మిగతా 2 లో...

## ప్రజలు ప్రధానంగా జీవనశైలిలో మార్పు చేసుకోవాలి

- నేడు రైతువేదిక లో ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక
- ముఖ్య అతిథిగా కలెక్టర్ సత్య శారదా దేవి



**నల్లబెల్లి ,మార్చి 07 (ప్రజాజ్యోతి):** ఈ కార్యక్రమం లో భాగంగా రైతు వేదిక లో ఏర్పాటు చేసిన వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక వైద్య నిపుణులచే నిర్వహించే మెడికల్ క్యాంపు ను తొలుతగా కలెక్టర్ ప్రారంభించారు ప్రజలు అనారోగ్య సమస్యలు రాకుండా ఉండడానికి ప్రధానంగా వారి జీవన శైలి లో మార్పులు చేసుకోవాలని, అందుబాటులో ఉన్న పౌష్టిక ఆహార పదార్థాలను తీసుకోవాలని సూచించారు. పూర్వకాలంలో మన పెద్దలు ఎక్కువ శ్రమపడి

మిగతా 2 లో...

## సర్కార్ భూమికి బేరం.. అన్నారం లో లక్షల డీల్ బట్టబయలు..!



(మొదటి పేజీ తరువాయి...)
ప్రారంభించడంతో విషయం రెవెన్యూ అధికారుల దృష్టికి చేరింది. వెంటనే స్పందించిన పర్వతగిరి తహశీల్దార్ వెంకటస్వామి అన్నారం గ్రామాన్ని సందర్శించి స్థలాన్ని పరిశీలించారు. పరిశీలనలో సర్వే నెంబర్ 489లోని భూమి పూర్తిగా ప్రభుత్వ భూమి అని తేలడంతో అధికారులు కఠినంగా స్పందించారు. ప్రభుత్వ భూమిని అక్రమంగా విక్రయించడం, కొనుగోలు చేయడం చట్ట విరుద్ధమని స్పష్టం చేస్తూ, అక్కడ నిర్మాణాలు చేపడుతున్న వారిపై కేసులు నమోదు చేసి అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. ఇక పై ఇలాంటి దుస్సహసాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని, నిర్మాణాలను సైతం కూల్చివేస్తామని తహశీల్దార్ హెచ్చరించారు. ప్రభుత్వ భూములపై ఎలాంటి అక్రమ లావాదేవీలు జరిగినా రెవెన్యూ శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు. అన్నారం గ్రామంలో జరిగిన ఈ వ్యవహారం ప్రస్తుతం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

## పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయం.

(మొదటి పేజీ తరువాయి...)
వర్ధన్నపేటఎమ్మెల్యే నాగరాజు ముఖ్యఅతిథిగా పాల్గొని, రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు శాలువాతో సన్మానించి, కుటుంబ సభ్యులతో ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ళను ప్రారంభోత్సవం చేయడం ఎంతో సంతోషకరంగా ఉందని,పేదల కళ్ళలో ఆనందం నింపడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని,ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు లేవని అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు,మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి, వైస్ చైర్మన్ నేతావత్ శీభారాణి – రాజేందర్, కౌన్సిలర్స్ బెజ్జం పాపరావు, నునావత్ కమిలి – కీమా నాయక్, తిరుపెల్లి వాణి – కుమారస్వామి, కాంగ్రెస్ నాయకులు కట్కూరి స్వామి, సమ్మెట సుధీర్, అన్వర్, కొండేటి సాంబయ్య, మహిళ నాయకురాలు రజిత రెడ్డి తో పాటు నాయకులు కార్యకర్తలు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 'తూర్పు'లో బీజేపీ, బీఆర్ఎస్‌కు భారీ షాక్

(మొదటి పేజీ తరువాయి...)


పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సమక్షంలో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రి కొండా సురేఖ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం ఉంటుందని తెలిపారు. పార్టీలో చేరిన వారందరినీ కాపాడుకునే బాధ్యత తనదేనని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వరంగల్ తూర్పు నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందంజలో నిలిపేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో కొత్త, పాత అనే భేదం లేకుండా అందరూ ఐక్యంగా పనిచేసి వరంగల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేయాలని మంత్రి సురేఖ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ డివిజన్లకు చెందిన కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, పార్టీ ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం





(మొదటి పేజీ తరువాయి...)
మంత్రి సీతక్క హాజరయ్యారు. అనంతరం ములుగు జిల్లా కేంద్రంలోని లీలా గార్డెన్ లో ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవం సందర్భంగా ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాల సమావేశానికి ఎంపీ బలరాం నాయక్ తో కలిసి మంత్రి సీతక్క హాజరై మాట్లాడారు. మహిళా సంఘాల్లో ఉన్న మహిళలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన పక్షంలో లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని ముందే అందజేయడం జరుగుతుందని దీంతో వారు త్వరితగతిన ఇండ్లు నిర్మించుకోవడానికి అవకాశం కలుగుతుందని తెలిపారు.సంఘ సభ్యురాలై ఉండి ప్రమాదవశాత్తు మరణించిన పక్షంలో పది లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం అందజేస్తుందని,ఇప్పటికైనా ప్రతి మహిళ సంఘాలలో చేరాలని సూచించారు.ప్రజా ప్రభుత్వం మహిళా సాధికారతకు ప్రాధాన్యత ఇస్తూ మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా రుణాలు మంజూరు చేస్తూ వారిని వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు.మహిళా సంఘాలు సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలంటే గతంలో అనేక సమస్యలు ఎదుర్కొనే వారని వారి కష్టాలను ఇబ్బందులను గుర్తించిన ముఖ్యమంత్రి మహిళా సంఘాలకు శాశ్వత భవనాలను మంజూరు చేయాలని సంకల్పించు కున్నారని దీనిలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 6వేల భవనాల నిర్మాణానికి ప్రభుత్వం అనుమతులు ఇచ్చిందని ఒక్కో భవనానికి ఉపాధి హామీ పథకం 10లక్షల రూపాయల నిధులతో నిర్మాణ పనులు మొదలు పెడుతున్నామని స్పష్టం చేశారు.మహిళలు అభివృద్ధి చెందుతేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ప్రత్యేకంగా మహిళల కోసం మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం,వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని,సోలార్ విద్యుత్ ఉత్పత్తి ద్వారా ఆదాయం పొందేవిధంగా ప్రణాళికలు కూడా సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు. బ్యాంకు రుణం తీసుకున్న మహిళా సంఘ సభ్యురాలు చనిపోతే, రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేయడంతో పాటు,ప్రమాదవశాత్తు చనిపోయిన మహిళా సంఘం సభ్యులకు రూ.10 లక్షల ఇన్సూరెన్స్ సదుపాయం కల్పిస్తున్నామని అన్నారు.పాఠశాలల నిర్వహణ బాధ్యతలను కూడా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా మహిళలకే అప్పగించామని,మహిళల ఆర్థిక స్వావలంబన కోసం, రవాణా సౌకర్యాల కోసం మండల సమాఖ్యలకు బస్సులు సైతం మంజూరు చేస్తున్నామని,గ్రామాల్లో సోలార్ విద్యుత్ సౌకర్యం కల్పిస్తున్నామని,దీని ద్వారా మహిళలు సొంతంగా విద్యుత్ ఉత్పత్తి చేసి గ్రామాల్లో వాడుకోవడమే కాకుండా,మిగిలిన విద్యుత్ ప్రభుత్వానికే అమ్ముకునే అవకాశం ఉంటుందని, గ్రామాల్లో సరైన పంట నిల్వ చేసుకునే గోదాములు లేక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో సుమారు రూ.30 లక్షల రూపాయల వ్యయంతో గోదాంలను కూడా ఏర్పాటు చేస్తున్నామని వాటి నిర్వహణను సైతం మహిళా సంఘాలకే అప్పగిస్తున్నామని స్పష్టం చేశారు. మహిళా సంఘాలకు శాశ్వత భవనాలు నిర్మిస్తున్నామని సోలార్ విద్యుత్ ఉత్పత్తి ద్వారా మహిళా సంఘాలకు ఆదాయం వచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని,మహిళలు ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాలను ఉపయోగించుకుని అభివృద్ధి చెందాలని ఆకాక్షించారు. అనంతరం ములుగు జిల్లాలోని 585 మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు బ్యాంకు లింకేజి ద్వారా రూ.52 కోట్ల 50 లక్షల రూపాయల రుణాల చెక్కును మంత్రి సీతక్క అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంపత్ రావు,గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్,మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి,ఆత్మ కమిటీ చైర్మన్ కొండ రవీందర్ రెడ్డి,డిఆర్డీఓ శ్రీనివాస్,పిఆర్ ఈఈ అజయ్ కుమార్,డిఈ లింగా రెడ్డి, ఎంపిడిఓ, ఎంపిఓ, ప్రజా ప్రతినిధులు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలకు హాజరై ఆశీర్వదించిన నాయకులు



**గణపురం ప్రజాజ్యోతి మార్చ్ 07** తిమ్మాపూర్ గ్రామశాఖ బిఆరెస్ పార్టీ అధ్యక్షులు బీసు బిక్షపతి చిన్న కుమార్తె ప్రణీత వివాహం సాయి కృష్ణ తో శుక్రవారం గ్రామంలో ఘనంగా జరిగింది. కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు గ్రామ పెద్దలు, పార్టీ నాయకుల సమక్షంలో సంప్రదాయబద్ధంగా ఈ వివాహ వేడుకను నిర్వహించారు. వేద మంత్రోచ్చారణల నడుమ మూడు ముళ్ల బంధంతో ప్రణీత – సాయి కృష్ణలు దాంపత్య జీవితంలోకి అడుగుపెట్టారు. ఈ శుభకార్యానికి బిఆరెస్ వెంకటాపూర్ మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మాజీ సర్పంచ్ చాతరాజు శ్రీధర్ రావు వార్డ్ సభ్యులు మండల మైనారిటీ అధ్యక్షులు మహ్మద్ అస్లాం పాషా గ్రామశాఖ ప్రధాన కార్యదర్శి తగరపు రాజ్ కుమార్ హాజరై నూతన దంపతులకు ఆశీస్సులు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నూతన దంపతులు పరస్పర ప్రేమాభిమానాలతో, సుఖశాంతులతో జీవిస్తూ కుటుంబానికి, సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. అనంతరం బిక్షపతి వివాహానికి విచ్చేసిన అతిథులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, బిఆరెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు.

## ప్రజలు ప్రధానంగా జీవనశైలిలో మార్పు చేసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి...)
సీజనల్గా దొరికే ఆహార పదార్థాలను ఎక్కువగా తీసుకునేవారని వారిని అనుసరించి మనము క్రమ పద్ధతిలో జీవించాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి నివేదిక లో భాగంగా వైద్య ఆరోగ్య శాఖలో ప్రజలకు ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహనతో పాటు నాలుగు దశలుగా మాతా శిశు కిశోర వృద్ధుల సేవలు మధుమేహం అధిక రక్తపోటు క్యాన్సర్ పరీక్షలు టీవీ పరీక్షలు డెంగ్యూ మలేరియా మొదలగు వాటి పరీక్షలను తెలంగాణ టీ హబ్ ద్వారా ఉచితంగా నిర్వహించి స్పెషలిస్ట్ డాక్టర్లచే పరీక్షలు చికిత్సలు అందిస్తామని తెలిపినారు. అలాగే మార్చి ఎనిమిదిన 14సంవత్సరాల పైబడి 15సంవత్సరాల బాలికలకు గర్భస్థ ముఖద్వారా క్యాన్సర్ రాకుండా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నర్సంపేట, సి.కేం.యం హాస్పిటల్ వరంగల్, ఎంజీఎం వరంగల్, ఏరియా హాస్పిటల్ వర్ధన్నపేట లలో ప్రారంభిస్తామని దానికి ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వారి బిడ్డలకు వ్యాక్సినేషన్ వేయించాలని కోరారు అనంతరము ఈ కార్యక్రమమును ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో కూడా ప్రారంభిస్తామని తెలిపినారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగ పరుచుకోవాలని తెలిపినారు. స్థానిక సర్పంచ్ నాగెల్లి జ్యోతి మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖ అందిస్తున్న సేవలను క్రమంగా స్వీకరించి ఆరోగ్యవంతంగా జీవించాలని కోరారు ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, ఆర్డీవో ఉమా, ఎంపీడీవో శ్రీనివాస్, తహసిల్దార్ కృష్ణ, జి జి హెచ్ నర్సంపేట డాక్టర్ కిషన్ , డిప్యూటీ డి మ్ హెచ్ ఓ డాక్టర్ ప్రకాష్, డాక్టర్ కొమురయ్య, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఇఫ్తికర్ అహ్మద్, డాక్టర్ విజయకుమార్ స్పెషలిస్ట్ వైద్యులు, స్థానిక వైద్యాధికారి డాక్టర్ ఆచార్య, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది మొదలగువారు పాల్గొన్నారు.

# ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామి జాతర గీత ఆవిష్కరణ

- **రచయితను అభినందించిన ఎమ్మెల్యే**



**హసన్ పర్తి,మార్చి-7(ప్రజాజ్యోతి):** ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా కవి, ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఓదెల నరేందర్ రచించిన జాతర గీతాన్ని వర్ధన్నపేట శాసన సభ్యుడు కె.ఆర్. నాగరాజు ఎర్రగట్టు దేవస్థానంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతర చరిత్రను, ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామి మహిమను, జాతర జరిగే విధానాన్ని ఎంతో చక్కగా వివరిస్తూ గీతాన్ని రచించిన ఓదెల నరేందర్‌ను అభినందించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం అధ్యక్షుడు మార్త రాజు, స్థానిక నాయకులు వీసం సురేందర్ రెడ్డి, కనపర్తి కిరణ్, మేకల ఆనంద్, పెద్దమ్మ నరసింహ రాములు, రాకేష్ రెడ్డి, అయ్యగార్ల పార్థసారథి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు. గీత నిర్మాణానికి సహకరించిన గుండమీది కృష్ణమోహన్, చెంగెల్లి నరేష్, కాజీపేట అన్నమాచార్య, శీలం తేజ తదితరులు హాజరయ్యారు.మరో కార్యక్రమంలో 66వ విభాగ ప్రతినిధి గురుమూర్తి శివకుమార్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, విశేష పండుగలు, సమకాలీన సామాజిక అంశాలు, విద్య ప్రాధాన్యతపై గీతాలను రచిస్తున్న ఓదెల నరేందర్‌ను అభినందించారు. ఇలాంటి గీతాలను మరింతగా రచించాలని సూచించారు.ఈ గీతాన్ని విన్న భక్తులు, గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ గీతం నరేన్ క్రియేషన్స్ అనే యూట్యూబ్ చానెల్ లో అందుబాటులో ఉందని తెలిపారు.

## మున్సిపల్ కార్మికులపై దూసుకెళ్లిన లారీ

- **పలువురికి గాయాలు**





**హసన్‌పర్తి,మార్చి-7(ప్రజాజ్యోతి):** హసన్‌పర్తి మండలం భీమారం బస్ స్టాప్ వద్ద శనివారం ఉదయం రోడ్డు ప్రమాదం జరిగింది. ఉదయం సుమారు ఆరు గంటల సమయంలో అదుపుతప్పిన లారీ ఒక ఆటోను ఢీకొనగా అక్కడే పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులపైకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో పలువురు కార్మికులు గాయపడ్డారు.ప్రమాదంలో కన్నం రాణి కాలు తీవ్రంగా దెబ్బతిన్నది. మంద విక్టోరియాకు గాయాలు కాగా, ఆటో నడిపిస్తున్న గుల్ల జనార్ధన్‌కు ఎడమ చేయి విరిగినట్లు తెలిసింది.సమాచారం అందుకున్న కేయుసి 108 అంబులెన్సు సిబ్బంది మెడికల్ టెక్నీషియన్ సురేష్, పైలట్ కోటిలింగం ఘటనాస్థలానికి చేరుకుని గాయపడిన వారికి ప్రథమ చికిత్స చేస్తూ వారిని వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు.సమాచారం అందుకున్న కేయుసి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామిని దర్శించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు



**హసన్ పర్తి, మార్చి-7(ప్రజాజ్యోతి):** శ్రీ శ్రీ ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామి జాతర సందర్భంగా హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కుడా అధ్యక్షులు ఇనుగాల వెంకటరామిరెడ్డి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు జాతర కమిటీ అధ్యక్షుడు మర్కరాజు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి తదితర నాయకులు స్వాగతం పలికారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## ఇబ్బందులను తొలగించిన కౌన్సిలర్ పూర్ణాచారి



**పరకాల, మార్చి 07, (ప్రజా జ్యోతి):** పరకాల మున్సిపాలిటీలోని 9వ వార్డులో పాత సమత స్కూల్ సమీపంలోని సీసీ రోడ్డులో గుంతలు ఏర్పడి ఇనుప సలాకులు బయటకు రావడంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని గుర్తించిన స్థానిక 9వ వార్డు కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణాచారి శనివారం తన సొంత ఖర్చులతో సీసీ పోయించి గుంతలను పూడ్చివేయించారు.కాలనీ సంక్షేమ దృష్ట్యా పలు పనులను స్వఖర్చులతో చేపడుతున్న పూర్ణాచారిని కాలనీ వాసులు అభినందించారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు సంఘ నరేష్, దార్నా నారాయణదాస్, వావిలాల రవీందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య నిర్వహణ పక్కాగా చేపట్టాలి : జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 07 ( ప్రజాజ్యోతి ):** ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని నెల్లుట్ల గ్రామ పంచాయతీ పరిధిలో గల చెరువు వద్ద రోడ్డుకు ఇరువైపులా జరుగుతున్న పారిశుద్ధ్య నిర్వహణ పనులను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా పిచ్చి మొక్కలు, ప్లాస్టిక్ కవర్లు, చెత్త తొలగింపు పరిక్రియను పక్కాగా చేపట్టాలని సూచించారు. అలాగే రోడ్ల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఓడిన గెలిచినా ప్రజా సేవే

- **మాజీ కౌన్సిలర్ శనిగరం రజనీ నవీన్**



**పరకాల, మార్చి 07, (ప్రజా జ్యోతి):** గెలుపు–ఓటములతో సంబంధం లేకుండా ప్రజా సేవే తమ లక్ష్యమని, ప్రజలే తమకు దైవమని మాజీ కౌన్సిలర్ శనిగరం రజినీ నవీన్ అన్నారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో పరకాల 17వ వార్డు నుంచి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి కేవలం ఒక్క బ్యాలెట్ ఓటుతో ఓడిపోయినప్పటికీ నిరాశ చెందకుండా ప్రజలకు సేవ చేయడం కొనసాగిస్తున్నట్లు తెలిపారు.గతంలో 13వ వార్డు కౌన్సిలర్‌గా పనిచేసిన తాము, ప్రజల కోరిక మేరకు పార్టీ ఆదేశానుసారం 17వ వార్డులో పోటీ చేశామని చెప్పారు. ఓటమి ఎదురైనా తమకు మద్దతు తెలిపిన ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లో భాగస్వామ్యం అవుతామని తెలిపారు.ఇటీవల వార్డులో మరణించిన కుటుంబాలను పరామర్శిస్తూ సహాయం అందిస్తున్న రజినీ నవీన్ స్పందన పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. ప్రజల సమస్యలపై స్పందిస్తూ ముందుకు సాగుతున్న ఆమెకు స్థానికులు అభినందనలు తెలుపుతున్నారు.

## ఎఐసీసీ ఎస్సీ విభాగం అధ్యక్షుడిని కలిసిన రాజభద్రయ్య

**హసన్ పర్తి,మార్చి-7(ప్రజాజ్యోతి):** అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఎస్సీ విభాగం అధ్యక్షుడు రాజేంద్ర పాల్ గౌతమ్‌ను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షుడు బందెల రాజభద్రయ్య శనివారం హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు.తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ విభాగం అధ్యక్షుడు, మానకొండూరు శాసనసభ్యుడు కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర, జిల్లా కార్యవర్గ సన్నాహక సమావేశానికి అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఎస్సీ విభాగం అధ్యక్షుడు రాజేంద్ర పాల్ గౌతమ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.తెలంగాణ రాష్ట్ర ఎస్సీ సంస్థ చైర్మన్ నాగరిగారి ప్రీతం, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి అచ్యుత్ రమేష్ బాబు, ఎస్సీ విభాగం ఉపాధ్యక్షుడు బందెల రాజభద్రయ్య, వరంగల్ జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షుడు తుళ్ల రవి, నాయకులు డబ్బేటి రమేష్, చిరంజీవి, సర్దార్ రాజశేఖర్, సంఘాల సన్నత్, కొండల్ రెడ్డి, మంచాల దామోదర్, పత్తి కుమార్, శ్రీధర్ తదితరులు



## అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు అందించాలని ఎమ్మెల్యేను కోరిన కాంగ్రెస్ నాయకులు



**హసన్‌పర్తి,మార్చి-7(ప్రజాజ్యోతి):** హసన్‌పర్తి మండలం పెంబర్తి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లను అర్హులైన వారికి పంపిణీ చేయాలని కోరుతూ హసన్‌పర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక నాయకులతో కలిసి వర్ధన్నపేట శాసనసభ్యుడు కేఆర్ నాగరాజును శనివారం కలిశారు.ఈ సందర్భంగా గ్రామంలో నిజమైన అర్హులకు ఇళ్లు అందేలా చర్యలు తీసుకోవాలని నాయకులు ఎమ్మెల్యేను కోరారు. సమస్యను పరిశీలించి అర్హులకు న్యాయం చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షుడు తంగళ్లపల్లి తిరుపతి, నాలుగో వార్డు సభ్యుడు సౌరం యాదగిరి, సౌరవ్ సుమలత సమ్మయ్య, కాంగ్రెస్ నాయకులు కొయ్యడ విజయ్, సౌరం రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద బాధిత కుటుంబానికి బియ్యం సహాయం



**దామెర, మార్చి 07 (ప్రజాజ్యోతి):** హనుమకొండ జిల్లా దామెర మండలం ఊరుగొండ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబ సభ్యుడు కందుగుల సారయ్య ఇటీవల మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించి సహాయం అందజేశారు. తెలంగాణ ముదిరాజ్ మహాసభ యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బీఆర్ఎస్ నాయకుడు బండి సతీష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సారయ్య కుమారులు సదయ్య, కుమారస్వామి (గ్రామపంచాయితీ కార్మికుడు)లను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా కుటుంబానికి అండగా నిలుస్తూ 50 కిలోల బియ్యం అందజేశారు. ఇలాంటి సమయంలో అందరూ మానవత్వంతో ముందుకు వచ్చి సహాయం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలెపాక రమేష్, పోలెపాక రాజేందర్ పాల్గొన్నారు.

# ఆనారోగ్యంతో సీఐఎస్ఎఫ్ జవాన్ మృతి

- జాతీయ జెండాతో అంతిమ నివాళులు
- కుటుంబానికి 35 వేల తక్షణ సహాయం



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్, మార్చి 7,( ప్రజా జ్యోతి ):** ములుగు జిల్లా అబ్బాపూర్ పరిధిలోని శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన సీఐ ఎస్ఎఫ్ జవాన్ గోనె రమేష్ (37) అనారోగ్యంతో శుక్రవారం రాత్రి మృతి చెందారు. రమేష్ ఢిల్లీలోని సీఐ ఎస్ఎఫ్ యూనిట్లో జవాన్‌గా విధులు నిర్వహిస్తున్నారు.2014 సంవత్సరం లో సీఐఎస్ఎఫ్‌లో ఉద్యోగంలో చేరిన రమేష్ మొదటగా అస్సాం, రాజస్థాన్ రాష్ట్రాల్లో విధులు నిర్వహించారు. అనంతరం ఢిల్లీలో సేవలందిస్తూ ఉండగా ఇటీవల అనారోగ్యానికి గుర య్యారు. చికిత్స కోసం స్వగ్రామానికి వచ్చిన ఆయన ఆరోగ్యం శుక్రవారం రాత్రి విషమించి మృతి చెందింది.ఈ విషయం తెలుసుకున్న రామగుండం ఆర్ఎస్‌టీపీఎస్ సీఐఎస్ఎఫ్ యూని ట్‌కు చెందిన సహచర సిబ్బంది శని వారం గ్రామానికి చేరుకుని రమేష్ మృతదేహంపై జాతీయ జెండా కప్పి అంతిమ నివాళులు అర్పించారు. విధి నిర్వహణలో రమేష్ చేసిన సేవలను గుర్తుచేసుకుని ఆయనకు శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. తక్షణ సహా యంగా రూ.35 వేల ఆర్థిక సహాయం అందజేశారు.మృతునికి భార్యతో పాటు ఎనిమిదేళ్ల కుమారుడు, మూడేళ్ల కుమార్తె ఉన్నారు.

**గ్రామంలో విషాద ఛాయలు**

శ్రీరాములపల్లిలో జవాన్ రమేష్ మృతితో విషాద వాతావరణం నెల కొంది. అందరితో స్నేహపూర్వకంగా కలివిడిగా ఉండే రమేష్ చిన్నవయస్సు లోనే మృతి చెందడం కుటుంబ సభ్యు లతో పాటు గ్రామస్తులను కలచివే సింది. మృతదేహం వద్ద భార్య, చిన్నా రులు రోదించడం చూసి గ్రామస్తులు కన్నీటి పర్యంతమయ్యారు.ఈ కార్యక్ర మంలో ఏఎస్ఐ ఎం.కే. పాండే, హెడ్ కానిస్టేబుల్ ఎం.ఎస్. గణేష్, కాని స్టేబుళ్లు ఎస్‌బీకే సింగ్, జీకే యాదవ్, అమన్ దీప్ సింగ్ తదితరులు, గ్రామ స్తులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్



**హసన్ పర్తి,మార్చి–7(ప్రజాజ్యోతి ):** శ్రీశ్రీ ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామిని మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు ఎర్రగట్టు దేవస్థానం నిర్వాహక మండలి సభ్యుడు వీసం రవీందర్ రెడ్డి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం 55వ విభాగానికి చెందిన భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు అటికం రవీందర్, పోరెడ్డి శ్రీనివాసరెడ్డి పూల గుచ్ఛంతో స్వాగతం పలికారు.ఇదే సందర్భంలో హన్మకొండ జిల్లా రైతు బంధు సమితి మాజీ సమన్వయకర్త సంగాల విక్టరీబాబును ఎర్రగట్టు దేవస్థానం నిర్వాహక మండలి సభ్యులు వీసం రవీందర్ రెడ్డి, చాగంటి సదానందం, గందె సునీల్ శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో హసన్ పర్తి భారత రాష్ట్ర సమితి మండల అధ్యక్షుడు బండి రజినికుమార్, 66వ విభాగ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్, మాజీ మండల పరిషత్ అధ్యక్షుడు బండ రత్నాకర్ రెడ్డి, ఎర్రగట్టు దేవస్థానం మాజీ అధ్యక్షుడు చింతల లక్ష్మణ్ యాదవ్, 55వ విభాగ బీసీ విభాగ అధ్యక్షుడు బేతెల్లి యాకయ్య, యువజన విభాగ అధ్యక్షుడు గుంజ సాయి కుమార్, పార్టీ నాయకులు కొడారి కుమార్, ఎర్రగట్టు గుట్ట నిర్వాహక మండలి సభ్యుడు అటికం శ్రవణ్, కాగిత రఘువీర్ రెడ్డి, చల్లా వెంకటేశ్వర్ రెడ్డి, నద్దునూరి నాగరాజ్, గిన్నారపు రవీందర్, నంది శ్రీనివాసు పాల్గొన్నారు.

## తురక కాశ రుణాలకు గడువు పెంచాలి

- టికే ఎస్ ఎస్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ వలి



**ఆత్మకూరు, మార్చి 07 (ప్రజా జ్యోతి ):** తురక కాశ బండ కార్మికులకు పనిముట్లు, జనరేటర్ రుణ దరఖాస్తులకు మరో వారం గడువు పొడిగించాలని తెలంగాణ తురక కాశ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ వలి ప్రభుత్వాన్ని కోరారు. సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఇమామ్ పాషా అధ్యర్థిత రాష్ట్ర కమిటీ సభ్యులు శుక్రవారం సచివాలయంలో మైనార్టీ శాఖ మంత్రి ముహమ్మద్ అజారుద్దీన్‌కు మెమోరెండం సమర్పించారు. సయ్యద్ వలి మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా 6 లక్షల తురక కాశ కార్మికులు ఉన్నారని, గత వారం ప్రభుత్వం ఇచ్చిన గడువులో కుల సర్టిఫికెట్లు, ఆన్‌లైన్ దరఖాస్తుల్లో ఇబ్బందులు ఎదురయ్యాయని తెలిపారు. "మరో వారం గడువు పొడిగిస్తే పూర్తిస్థాయిలో లబ్ధి చేకూరుతుంది. అలాగే, 5,000 పనిముట్లు, జనరేటర్ యూని ట్లు కేటాయించాలి" అని మంత్రిని విజ్ఞప్తి చేశారు. గత 10 సంవత్సరాలు మునుపటి ప్రభుత్వాలు తమకు ప్రత్యేక రుణాలు కల్పించలేదని, కానీ కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం గుర్తించి సహాయం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి అజారుద్దీన్ సానుకూలంగా స్పందించి, "అన్ని విషయాలు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తాను" అని హామీ ఇచ్చా రు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు సయ్యద్ హైదర్ (సిద్దిపేట ), షేక్ మౌలానా పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన మంత్రి సీతక్క

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లావెంకటాపూర్ మండలకేంద్రంలో(32)మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి షాదీ ముభారక్ చెక్కులను శనివారం పంచాయతీ రాజ్ స్త్రీశిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ములుగు అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు )సంపత్ రావు,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్,ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, పంచాయతీ రాజ్ స్టేట్ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి, వెంకటాపూర్ మండల తహాశీల్దార్ బి.గిరిబాబు, వెంకటాపూర్ మండల ఎంపిడిఓ మూడ్ రాజు, మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మల్లన్న జాతర ఘర్షణలో పసికందు మృతి

- నిందితులను వెంటనే అరెస్టు చేయాలి
- టిఎంకెఎంకెఎస్ రాష్ట్ర కమిటీ నాయకులు జునుగరి దుర్గయ్య



**ధర్మసాగర్, మార్చి 07 (ప్రజాజ్యోతి )** నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో మల్లన్న జాతర సందర్భంగా ఫిబ్రవరి 2026లో జరిగిన వివాదంలో రెండు నెలల పసికందు మృతికి కారణమైన వారిని వెంటనే అరెస్ట్ చేసి శిక్షించాలని తెలంగాణ మత్స్యకారులు, కార్మిక సంఘం టిఎంకెఎంకెఎస్ రాష్ట్ర కమిటీ నాయకులు జునుగరి దుర్గయ్య అన్నారు. హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలో శనివారం ఆయన మాట్లాడుతూ, జాతరలో టిక్కెట్ విషయంలో జరిగిన ఘర్షణలో ఒక కుటుంబంపై దాడి జరిగిందని ఈ ఘటనలో రెండు నెలల చిన్నారి మృతి చెందడం బాధాకరమని పేర్కొన్నారు. ఈ ఘటనపై పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించిన ఆయన, సంఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన వారిని వెంటనే అరెస్టు చేసి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, ప్రభుత్వం తక్షణం స్పందించాలని కోరారు. అలాగే మార్చి 17న హైదరాబాద్ లోని ఇందిరా పార్కు ధర్నా చౌక్ వద్ద మత్స్యకారుల సమస్యలపై భారీ ఎత్తున జరిగే ధర్నా కు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## నిషేధిత గుట్కా విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్



**ఆత్మకూరు, మార్చి 07 (ప్రజాజ్యోతి ):** ప్రభుత్వం నిషేధించిన గుట్కా ప్యాకెట్లను విక్రయిస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్టు చేసి గుట్కా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటన ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని పెంచికలపేట గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెంచికలపేట గ్రామానికి చెందిన బిట్ల మధుకర్ తన కిరాణం షాప్ లో నిషేధిత పొగాకు ఉత్పత్తులైన అంబర్, గుట్కా, ఆర్ఆర్, టొబాకో ప్యాకెట్లనునిల్వ చేసి విక్రయిస్తున్నట్లు సమాచారం అందింది. దీనిపై పోలీసులు దాడి చేసి సుమారు రూ.4,300 విలువైన గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో నిందితుడు మధుకర్ ను అరెస్టు చేసి అతనిపై కేసు నమోదుచేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు సీఐ సంతోష్ తెలిపారు. పెట్రోలింగ్ నిర్వహించి నిందితుడిని పట్టుకున్న వారిలో హెడ్ కానిస్టేబుల్ జి. శ్రీనివాస్, కానిస్టేబుళ్లు ప్రవీణ్, శ్రీనివాస్, ప్రసాద్ పాల్గొన్నారు.

## ఉన్నతమైన విద్య భవిష్యత్ కి పునాది

- విద్యార్థినులు లక్ష్యానికి అనుగుణంగా ఉన్నతంగా ఎదగాలి
- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ



**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 07 ( ప్రజాజ్యోతి ) :** విద్యార్థినులు నిర్దేశిత లక్ష్యాన్ని ఎంచుకొని, అందుకు అనుగుణంగా ఉన్నతంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. జిల్లాలోని చౌడారం కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం పాఠశాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉన్న సౌకర్యాలు, విద్యార్థినుల వసతి, భోజన ఏర్పాట్లు, పరిశుభ్రత వంటి అంశాలను పర్యవేక్షించారు. అలాగే ప్రతి తరగతి గదికి వెళ్లి విద్యార్థినులతో కలెక్టర్ మాట్లాడారు. వారి బోధన సామర్థ్యాలను పరీక్షించి పలు ప్రశ్నలు అడిగారు. ముఖ్యంగా గణితంపై పట్టు సాధించాలని సూచించారు. పాఠశాలలో విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచాలని, విద్యార్థినులకు మంచి వాతావరణంలో బోధన అందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థినులు బాగా చదివి భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ప్రోత్సహించారు. పాఠశాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ పరిశీలనలో ఎస్ఓ రాణి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ



**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 07 ( ప్రజాజ్యోతి ):** జిల్లాలోని చౌడారం గ్రామ పంచాయతీలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలోని లబ్ధిదారులతో మాట్లాడి ఇళ్ల నిర్మాణ పురోగతి గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇళ్ల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. అదే విధంగా పనులు నాణ్యతతో, వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యవేక్షణలో హౌసింగ్ పీడీ మాతృ నాయక్, ఇతర సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# ములుగు మున్సిపాలిటీని అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తా

- అభివృద్ధి పనులకు ప్రజలు సహకరించాలి
- ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సీతక్క



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** నూతనంగా ఏర్పడిన ములుగు మున్సిపాలిటీని అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తానని,అభివృద్ధి పనులకు ప్రజలు సహకరించాలని పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా,స్త్రీ,శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 99 రోజులు నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి 99 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో శనివారం ములుగు మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో మంత్రి ధనసరి అనసూయ సీతక్క పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఇప్పటికే పలు అభివృద్ధి పనులు చేశామని,పలు అభివృద్ధి పనులకు ఇప్పటికే రూ.15 కోట్ల రూపాయలతో టెండర్లు జరిగాయని తెలిపారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని,ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు వెంటనే ఇండ్ల నిర్మాణం చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ములుగు మున్సిపాలిటీ చైర్మన్ చింతనిప్పుల చంద్రకళ బిక్షపతి,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్,మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ఆసియా షాహిన్ రియాజ్ మీర్జా,5వ వార్డు కౌన్సిలర్ గుగ్గిళ్ళ దివ్య సుజన్,వివిధ వార్డుల కౌన్సిలర్లు,ప్రజా ప్రతినిధులు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ మత్తులో యువత భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు

- ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తేనే ప్రమాదాలు తగ్గుతాయి
- అప్రమత్తంగా ఉండాలి పసర ఎస్సై తాజుద్దీన్






**గోవింద రాపేట / ములుగు స్టాఫ్ రిపోర్టర్ ప్రజా జ్యోతి మార్చి 7** యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడేందుకు పసర పోలీస్ వారి ఆధ్వర్యంలో లారీ డ్రైవర్స్. ఆటో డ్రైవర్. డీసీఎం డ్రైవర్స్ యజమానులతో డ్రగ్స్. రోడ్ సేఫ్టీ పై అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా ఎస్పీ కేకే ఎన్ సుధీర్ ఆదేశాల మేరకు, ములుగు డీఎస్పీ కిషోర్ కుమార్ మార్గదర్శకత్వంలో, పసర సీఐ దయాకర్ సూచనలతో పస్త్ర ఎస్సై తాజుద్దీన్ ఆధ్వర్యంలో శనివారం అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై తాజుద్దీన్ మాట్లాడుతూ డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నాయని తెలిపారు. డ్రగ్స్ వినియోగం వల్ల ఆరోగ్య సమస్యలు మాత్రమే కాకుండా కుటుంబాలు, సమాజం కూడా తీవ్రంగా నష్టపోతాయని అన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి చదువు, క్రీడలు మరియు మంచి అలవాట్ల వైపు దృష్టి పెట్టాలని సూచించారుముఖ్య సూచనలు డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలి.పాఠశాలలు, కళాశాలల వద్ద అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలి.డ్రగ్స్ సరఫరా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం.యువత తమ భవిష్యత్తును కాపాడుకోవాలని పోలీసులు సూచించారు.ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తేనే ప్రమాదాలు తగ్గుతాయిరోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు మరియు వాహనదారుల్లో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించేందుకు ములుగు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం వల్లే ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రతి వాహనదారు రోడ్డు భద్రతా నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని చెప్పారు.ముఖ్య సూచనలుహైవేపై లెఫ్ట్ సైడ్‌లో భారీ వాహనాలు నిలపరాదు.మద్యం సేవించి వాహనాలు నడపరాదు.ట్రాఫిక్ సిగ్నల్ లైట్లు మరియు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి.ద్విచక్ర వాహనాలపై త్రిబుల్ రైడింగ్ చేయరాదు.మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వకూడదు.హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ వినియోగం తప్పనిసరి.ఈ కార్యక్రమంలో ఎస్ హెచ్ ఓ తాజుద్దీన్. ఎస్సై నాగరాజు. ఏ ఎస్సై నరోత్తమ రెడ్డి. హెడ్ కానిస్టేబుల్ రవి నాయక్. లారీ అసోసియేషన్ యూనియన్ నాయకులు శ్రీనివాస్. పస్రా గోవిందరావుపేట .చల్వాయి . ఆటో. లారీ. డీసీఎం. డ్రైవర్స్ యజమానులు స్థానిక ప్రజలు, యువకులు, వాహనదారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలకు రాగి జావా.. ప్రగతి నమోదు రిజిస్టర్ల పంపిణీ



**పర్వతగిరి, మార్చి 07 (ప్రజాజ్యోతి )** పర్వతగిరి మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు రాగి జావా, బెల్లం మరియు విద్యార్థుల సమగ్ర ప్రగతిని నమోదు చేసే ప్రగతి నమోదు రిజిస్టర్లను పంపిణీ చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి ఎ. బిక్ష పతి తెలిపారు. పర్వతగిరి మండల విద్యా వనరుల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చేతుల మీదుగా పాఠశాలలకు ఈ సామగ్రి పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పోషకాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం అందించడంతో పాటు అదనంగా రాగి జావా అందిస్తున్నామని తెలిపారు. అలాగే ఈ విద్యా సంవత్సరానికి విద్యార్థుల సమగ్ర అభివృద్ధిని నమోదు చేసేందుకు సమగ్ర ప్రగతి పత్రాలు పంపిణీ చేసినట్లు చెప్పారు. వీటి ద్వారా విద్యార్థుల విద్యా ప్రగతి, ఇతర ప్రతిభా అంశాలను ఉపాధ్యాయులు నమోదు చేయగలరని వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల కోసం అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నదని పేర్కొంటూ, తల్లిదండ్రులు నాణ్యమైన ఉచిత విద్య అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలల్లోనే తమ పిల్లలను చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌సీ సిబ్బంది గారె జయరాజ్, బాసాని లోకేష్, ఉపాధ్యాయులు పాక రమేష్ బాబు, మహంకాళి రామస్వామి పాల్గొన్నారు.

## సర్పంచులను ఘనంగా సన్మానించిన ముదిరాజ్ మహాసభల రాష్ట్ర కార్యవర్గం సభ్యులు

**రాయపర్ మార్చి 7 ప్రజా జ్యోతి** గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన ముదిరాజ్ సర్పంచ్లకు సన్మాన కార్యక్రమం శనివారం తిరుమలపెల్లిలో ముదిరాజ్ మహాసభల రాష్ట్ర కార్యవర్గం, జిల్లా కార్యవర్గ సభ్యులు శనివారం తిరుమలయ్య పెల్లిలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా రాయపర్తి మండలం గట్టికల్లు సర్పంచ్ గా విజయం సాధించిన చెవ్వ హేమలత కాశీనాథం మరియు కొండాపురం సర్పంచ్ గా కనుకుంట్ల మంజుల అశోక్ అలాగే మొరిపిరాల ఉప సర్పంచ్ గా కుక్కల మహేందర్ ను ముదిరాజ్ మహాసభల రాష్ట్ర కార్యవర్గం సభ్యులు జిల్లా కార్యవర్గం సభ్యుల సమక్షంలో రాయపర్తి మండలం ముదిరాజ్ మహాసభల మండల అధ్యక్షుడు ముద్రబోయిన వెంకటేశ్వర్లు ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా మాజీ కౌన్సిలర్ పెసర రాజు మరియు పులి సదానందం జిల్లా సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## ఉద్యమకారులను సన్మానించిన జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు



**పర్వతగిరి, మార్చి 07 (ప్రజాజ్యోతి )** పర్వతగిరి మండలం కేంద్రానికి చెందిన ముదురకొల నాగరాజు ను ఇటీవల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ గా పర్వతగిరి మండల అధ్యక్షులు గా గరుగు రాజు బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు, పర్వతగిరి గ్రామ సర్పంచ్ చీదురు శంకర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ లతో కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా పిన్నింటి అనిల్ రావు మాట్లాడుతూ ఉద్యమకారుల హక్కుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని హామీ ఇచ్చారు.త్వరలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చుటకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమ సమయంలో పాల్గొన్న ఉద్యమకారుల సంక్షేమం, ఆత్మగౌరవం కోసం త్వరలో అసెంబ్లీ లో గోప్ప నిర్ణయం తీసుకోనున్నారని పర్వతగిరి మండలానికి వర్ధన్నపేట నియోజకవర్గానికి పెద్దపీట వేస్తారని దానికోసం స్థానిక ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అహర్నిశలు కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు పిన్నింటి సునీల్ రావు,నరెడ్ల సంతోష్, ఉద్యమకారులు నాగుల రాజు లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినిలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

- జిల్లా వైద్యాధికారి గోపాల్ రావు



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ( ప్రజాజ్యోతి) :** విద్యార్థినిలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ములుగు జిల్లా వైద్యాధికారి గోపాల్ రావు సూచించారు. ప్రజాపాలన – ప్రగతి పథం కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో మెగా వైద్య శిబిరం నిర్వహించారు. పాటశాల విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బాలికల్లో ఎక్కువగా రక్తహీనత సమస్య వస్తుందని అందుకు పౌష్టికాహారాం తీసుకోవాలని సూచించారు.పాఠశాల పరిసరాలను శుభ్రం గా ఉంచుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యులు జనరల్ పిజిషన్ మనోజ్ లాల్,పిల్లల వైద్య నిపుణుడు వంశీకృష్ణ,స్రవంతి,కంటి వైద్య నిపుణుడు ప్రవీణ్ రెడ్డి,సుజిత,దంత వైద్యురాలు నికిత,ఆర్బీ ఎస్కే వైద్యుడు మల్లి కార్జున్,సుజాత,పాఠశాల స్పెషల్ ఆఫీసర్ జీవన్ ప్రియ, ఉపాధ్యాయురాలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- సర్పంచ్ గుగులోతు వెంకన్న.



**వర్దన్నపేట మార్చి 7, ప్రజా జ్యోతి.** వర్ధన్నపేట మండలం, రాంధన్ తండా గ్రా మంలో ఉన్న ఎంపీ యుపిఎస్ పాఠశాల పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామ సర్పంచ్ గుగులోతు వెంకన్న అన్నారు.శనివారం ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఎంపీ యుపిఎస్ రాంధన్ తండా పాఠశాల ఆవరణలో సర్పంచ్ వెంకన్న ఆధ్వర్యంలో శుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో ఉన్న చెత్త, ముళ్లపొదలు తొలగించి పరిసరాలను శుభ్రపరిచారు.ఈ సందర్భంగా సర్పంచ్ వెంకన్న మాట్లాడుతూ పాఠశాలలు పరిశుభ్రంగా ఉండటం వల్ల విద్యార్థులు ఆరోగ్యంగా ఉండి చదువుపై మరింత దృష్టి పెట్టగలరని తెలిపారు. గ్రామంలోని ప్రతి ఒక్కరూ పరిశుభ్రతపై అవగాహన పెంచుకుని తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జయప్రకాష్, శ్రీనివాస్, రాజేందర్, గ్రామ కార్యదర్శి ప్రణీత్, అంగన్ వాడీ టీచర్ విజయ, గ్రామ సిబ్బంది , ఇతరులు పాల్గొన్నారు.

## మస్జీద్ కు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పెయింటింగ్ పనులు

- మౌలిసాబ్ రూమ్ నిర్మాణనానికి శంకుస్థాపన , భూమి పూజపరుపాటి శ్రీనివాస్ రెడ్డి.



**రాయపర్తి మార్చి 7 ప్రజా జ్యోతి**వరంగల్ జిల్లా రాయపర్తి మండలం వెంకటేశ్వరపల్లి గ్రామంలోఇటీవల పర్యటనలో స్థానిక ముస్లిం నాయకులు, గ్రామ ప్రజల విన్నపం మేరకు మస్జీద్ లో పెయింటింగ్ పనులు మరియు మోలీసాబ్ ఉండానికి ఒక రూమ్ కావాలని అడుగగా తక్షణమే స్పందించి శనివారం ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూమ్ నిర్మాణ పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో రాష్ట్రఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, గజావెల్లి ప్రసాద్ స్థానిక నాయకులు అయిన మాజీ సర్పంచ్ గూబ ఎల్లయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు రంజిత్, సన్నూర్ సర్పంచ్ చిన్నపాక రజిత రాంబాబు, ఉప సర్పంచ్ చీకటి కర్ణాకర్ సన్నూర్ గ్రామ పార్టీ అధ్యక్షులు పోతుల కొమురమళ్ళు, మాజీ సర్పంచ్ నలామాష సారయ్య, వార్డ్ నెంబర్ చిన్నపాక ధనలక్ష్మి , పార్టీ ముఖ్య నాయకులు పొన్నం కుమార్, యాకమాచారీ, ఫకీర్ సబ్, ఎనగందుల సామ్రాట్, ఖాసీం, కరీం, మదర్, అజిమ్, మౌలాన తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తిపన్ను కట్టలేదో...ఇంటికి తాళమే

- దీర్ఘకాలం పన్నులు చెల్లించని గృహాన్ని సీజ్ చేసిన అధికారులు
- పన్నులు చెల్లించి నగర అభివృద్ధికి సహకరించండి
- హనుమకొండ జిల్లా కలెక్టర్/ బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్





**వరంగల్ సిటీ, మార్చి 08(ప్రజా జ్యోతి):** పన్నులు చెల్లించి నగర అభివృద్ధికి సహకరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ / బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ శనివారం ఒక ప్రకటనలో నగర ప్రజలను కోరారు. ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్/ బల్దియా కమిషనర్ మాట్లాడుతూ ఈ ఆర్థిక సం. ముగింపునకు గడువు సమీపిస్తుండడంతో ఆస్తి, నల్లా పన్నులు చెల్లించి కార్పొరేషన్ కు ఆర్థిక తోడ్పాటు అందించాలని కోరారు. శనివారం ఖాజీపేట సర్కిల్ పరిధిలో సుదీర్ఘంగా పన్ను చెల్లించకుండా ఉన్న గృహాన్ని జిల్లా కలెక్టర్ / కమిషనర్ ఆదేశాల మేరకు సీజ్ చేసినట్లు డిప్యూటీ కమిషనర్ బిర్రు శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో దీర్ఘ కాలం పన్నులు చెల్లించకుండా ఉన్న గృహయాజమాన్యాలకు పన్ను చెల్లించాలని కోరుతూ నోటీసులు అందజేయడం జరిగిందని, అయిననూ పన్నులు చెల్లించని గృహాలను జిల్లా కలెక్టర్ / కమిషనర్ ఆదేశాల మేరకు సీజ్ చేయడం జరుగుతుందని కావున ప్రజలు సహకరించి సకాలంలో పన్నులు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారులు బాకం సంతోష్, శేహజాది బేగం, ఎస్ ఎఫ్ ఓ రాజేశ్వర్ రావు, ఆర్ ఐ నరేష్ తో పాటు టాక్స్, డి ఆర్ ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

- మంగపేట ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**మంగపేట మార్చి 07 ప్రజాజ్యోతి.** మండలంలోని జెడ్పీహెచ్ఎస్ మంగపేట పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి, ప్రధానోపాధ్యాయురాలు పొదేం మేనక ఆధ్వర్యంలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ఒకరోజు పాఠశాల మరియు పరిపాలనా బాధ్యతలను స్వీకరించారు.ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థిని ఎం.డీ.జువేరియా ప్రధానోపాధ్యాయురాలిగా బాధ్యతలు చేపట్టారు. అలాగే విద్యార్థులు వివిధ అధికారుల పాత్రలను పోషించారు. ఇందులో ఎం.డి.షబానా మినిస్టర్‌గా, నేహ నౌషిన్ ఆర్జేడీగా, అర్చన జిల్లా కలెక్టర్‌గా, సమీరా జిల్లా విద్యాశాఖ అధికారిగా, వందన తహశీల్దార్ గా, అసిఫా మండల విద్యాశాఖ అధికారిగా వ్యవహరించారు.విద్యార్థులు ఆయా బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ తరగతులు నిర్వహించడం, పాఠశాల క్రమశిక్షణను పర్యవేక్షించడం వంటి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాభావం మరియు పరిపాలనపై అవగాహన పెంపొందించడమే లక్ష్యమని ఉపాధ్యాయులు తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించి, మంచి ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు కూడా అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు క్రాంతి, నాగేందర్, వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, అనంతరావు, సతీష్, వెంకటేశ్వర్ రెడ్డి, సునీత, అనసూయ, రాజు, రమేష్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారిన వేళ

- విశ్వ జెనిత్ స్కూల్‌లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**పర్వతగిరి, మార్చి 07 (ప్రజాజ్యోతి )**పర్వతగిరి మండల కేంద్రంలోని విశ్వ జెనిత్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులు, అధికారుల పాత్రలను స్వీకరించి పాఠశాల నిర్వహణలో తమ ప్రతిభను చాటుకున్నారు. డీఈఓగా అల్తాఫ్, ఎంఈఓగా పవన్, ప్రిన్సిపల్‌గా గాయత్రి, ఇన్‌చార్జ్‌గా మహేష్ బాధ్యతలను నిర్వర్తించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపల్ ఎర్రబెల్లి హరికుమార్ మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల నిర్వహణ విధానం, ఉపాధ్యాయ వృత్తి ప్రాధాన్యతను అర్థం చేసుకోవడానికి స్వయం పరిపాలన కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు ప్రోత్సాహకంగా డిక్షనరీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కాట్రపెల్లిలో కోతుల బాధ నివారణకు ఎలుగుబంటి వేషధారణ

- గ్రామ సర్పంచ్ రాపాక పద్మా బ్రహ్మచారి



**రాయపర్తి మార్చి 7 ప్రజా జ్యోతి**వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కాట్రపల్లి గ్రామ ప్రజలు కోతుల వల్ల ఎదుర్కొంటున్న ఇబ్బందులను చూసి పంటలను కోతుల బారి నుండి రక్షించడానికి వినూత్న ఆలోచనతో చిరు ప్రయత్నంగా గ్రామ సిబ్బందికి ఎలుగుబంటి వేషధారణ వేయించిన గ్రామ సర్పంచ్ రాపాక పద్మ బ్రహ్మచారీ.కాట్రపల్లి గ్రామంలో చాలాకాలం నుండి కోతుల బెడద భరించలేక గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందికోతులు గ్రామ ప్రజలపై దాడి చేయడం మరియు పంటలను నాశనం చేయడం, నేరుగా ఇండ్ల లోనికి ప్రవేశించడం లాంటిది చేయడం జరుగుతుందికోతుల వల్ల గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను చూసి విన్నుత ఆలోచనతో గ్రామ సిబ్బందికి ఎలుగుబంటి వేషాధారణ వేయించి గ్రామములోనీ వార్డులలో తిప్పడం జరిగింది.ఎలుగుబంటి వేషధారణ చూసి కోతులు బెదిరిపోవడం జరిగిందిఅని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో గ్రామ ప్రజలు, రైతులుగ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నరూ.

## ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పాల్గొన్న అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి




**వర్ధన్నపేట, మార్చి 7 ప్రజా జ్యోతి.** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన లో భాగంగా 99 రోజుల ప్రగతి ప్రణాళిక కార్యక్రమం సందర్భంగా చెన్నారం గ్రామాన్ని అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, వర్ధన్నపేట తహసీల్దార్ విజయ్ సాగర్, ఎంపీడీఓ జి. వెంకటరమణ గ్రామాన్ని పరిశీలించారు.గ్రామంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, ప్రభుత్వ పాఠశాలలో పారిశుధ్య నిర్వహణను పరిశీలించారు. అలాగే ఆంగన్ వాడీ కేంద్రాన్ని సందర్శించి అక్కడి నిర్వహణపై వివరాలు తెలుసుకున్నారు. పాఠశాలలో అమలు అవుతున్న మిడ్ డే మీల్స్ (మధ్యాహ్న భోజన) కార్యక్రమాన్ని పరిశీలించి విద్యార్థులకు అందిస్తున్న ఆహార నాణ్యతను పరిశీలించారు.అదేవిధంగా గ్రామ పంచాయతీ నర్సరీని సందర్శించిన అడిషనల్ కలెక్టర్, మొక్కల సంరక్షణ మరియు నిర్వహణపై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం గ్రామ సర్పంచ్ సింధం లలిత అధ్యక్షతన నిర్వహించిన అవగాహన సమావేశంలో పాల్గొన్నారు.ఈ సమావేశంలో గ్రామంలోని వార్డు సభ్యులు, లైన్ డిపార్ట్ మెంట్ అధికారులు మరియు గ్రామస్థులకు ఇంటింటి పారిశుధ్యం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ప్రతి ఇంటిలో పొడి చెత్త – తడి చెత్త వేరు చేయడం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించడం, అలాగే సెగ్రిగేషన్ షెడ్ నిర్వహణ మరియు క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాల అమలు గురించి అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, వార్డు సభ్యులు, అధికారులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## మొహ్మద్ ఫక్రుద్దీన్ మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలియజేసిన రాణా ప్రతాప్ రెడ్డి



**నర్సంపేట మార్చి 8 (ప్రజా జ్యోతి )** నర్సంపేట నియోజకవర్గం,నర్సంపేట పట్టణానికి చెందిన యూత్ నాయకులు మొహ్మద్ అజ్జు తండ్రి మొహ్మద్ ఫక్రుద్దీన్ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకుని వారి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా.. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ కార్యక్రమంలో నల్లబెల్లి మండల అధ్యక్షులు తడుక వినయ్, జిల్లా బీజేవైఎం ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షులు కొంకిస విఘ్నేష్, యువమోర్చా నాయకులు గోస్కుల సందీప్, తిమ్మాపురం శివ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 28న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి.

- రాజీ మార్గమే రాజ మార్గం.
- పారా లీగల్ వాలంటీర్ అంబాల రమేష్..



**టేకుమట్ల మార్చి 07 ప్రజాజ్యోతి న్యూస్** రాజీమార్గమే రాజమార్గమని,పగ ప్రతికారాలతో ఏమీ సాధించలేమని, రాజీపడితే ఇద్దరు గెలిచినట్లేనని జిల్లా న్యాయ సేవాఅధికార సంస్థ టేకుమట్ల పారా లీగల్ వాలంటీర్ అంబాల రమేష్ అన్నారు.ఈసందర్భంగా సుబ్బక్కపల్లి గ్రామంలో ప్రజలకు అవగాహనాకల్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ ఈ నెల 28వ తేదీన జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకుని పెద్ద సంఖ్యలో కేసులు రాజీ చేసుకోవాలని,లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని,రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, సివిల్ తగాదా,ఆస్తివిభజన,కుటుంబపరమైన నిర్వహణ,వైవాహిక జీవితానికి సంబంధించిన, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం,చెక్ బౌన్స్,చిన్న చిన్న దొంగతనాల కేసులు మరియు ఇతర రాజీ పడదగు కేసుల్లో కక్షిదారులు రాజీపడాలని,రాజీ మార్గమేరాజమార్గమని చిన్న చిన్న కేసులతో కక్ష్యలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని డబ్బులను వృథా చేసుకోవద్దని,రాజీ పడే వారు వివరాల కోసం స్థానిక పోలీస్ స్టేషన్,న్యాయ సేవా అధికార సంస్థ పారా లీగల్ వాలంటీర్, సెల్ : 9704874236 నందు సంప్రదించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

## మహిళా శక్తికి పట్టాభిషేకం

- విద్యార్థినుల ఆత్మీయ ఆహ్వానం
- మహిళా దినోత్సవ వేడుకల్లో సర్పంచ్ కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు




**ఏటూర్ నాగారం మార్చి 07 ప్రజా జ్యోతి** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏటూరునాగారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థినుల సాదర ఆహ్వానం మేరకు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కాకుల మర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు ముఖ్య అతిథిగా హాజరై వేడుకలకు ప్రత్యేక వన్య చేకూర్చారు. ఈ సందర్భంగా కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ, మహిళలు సంకల్పిస్తే సాధించలేనిది ఏదీ లేదని చాటిచెప్పారు. "ఆడపిల్లలు ఆత్మవిశ్వాసాన్ని ఆభరణంగా ధరించి, ఉన్నత చదువులతో సమాజంలో తమ కంటూ ఒక ప్రత్యేక గుర్తింపును సాధించుకోవాలి" అని ఆకాంక్షించారు. విద్యార్థినులు స్వయంగా ఆహ్వానించి, ఇంతటి గౌరవాన్ని అందించడం తనను ఎంతో సంతోషంగా ఉందని ఆమె పేర్కొన్నారు. మహిళా దినోత్సవ స్మృతిని శాశ్వతంగా ఉంచేలా, సర్పంచ్ కళాశాల ప్రధాన ద్వారం ఎదుట మొక్కలు నాటారు. ప్రతి విద్యార్థిని పర్యావరణ పరిరక్షణను ఒక బాధ్యతగా స్వీకరించాలని, ప్రకృతిని ప్రేమిస్తూనే ప్రగతి పథంలో సాగాలని పిలుపునిచ్చారు.కళాశాల విద్యార్థినులకు నిరంతరం స్ఫూర్తిగా నిలుస్తున్న సర్పంచ్ ని కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక బృందం శాలువాతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది మరియు వందలాది మంది విద్యార్థినులు పాల్గొని అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఎండి ఖాజా పాషా, తాదూరి రఘు, కర్ర రవీందర్, కుమ్మరి చంద్రబాబు, జాడి బోజారావు, కొండాయి చిన్ని, దేపాక శ్రీరాములు, వావిలాల రామ్ నర్సయ్య, కటుకూరి రాఖీ, సాగర్, తదితరులు పాల్గొన్నారు

# ఇందిరా మహిళా శక్తి పథకం లో భాగంగా ఎస్ హెచ్ జి సభ్యులు ఎరువుల విక్రయ కేంద్రాల నిర్వహణ

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 07 ( ప్రజాజ్యోతి ) :** జిల్లా రైతులకు విత్తనాలు ఎరువులు సకాలంలో, సులభంగా అందుబాటులో ఉండే విధంగా ప్రతి క్లస్టర్‌లో స్వయం సహాయక సంఘాల ద్వారా ఎరువుల విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. ఎస్ హెచ్ జి సభ్యులు ఫర్టిలైజర్ షాప్ నిర్వహణ అంశం మీద శనివారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి సమన్వయ సమావేశం కలెక్టరెట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, ఇతర వ్యవసాయ అవసరాల సామగ్రి రైతులకి మరింత సులభంగా అందించేందుకు వ్యవస్థను బలోపేతం చేయడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రాబోయే సాగు సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని రైతులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన ఇన్‌పుట్‌లు పొందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జనగామ జిల్లాలో మొత్తం 62 క్లస్టర్లు ఉన్నాయని, ప్రతి క్లస్టర్‌లో ఒక ఎరువుల విక్రయ కేంద్రంను స్వయం సహాయక సంఘాల ద్వారా ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. దీని వల్ల గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు ఎరువులు, విత్తనాలు సమీపంలోనే అందుబాటులోకి రావడంతో పాటు రైతుల సమయం, రవాణా ఖర్చు కూడా తగ్గుతుందని చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా స్వయం సహాయక సంఘాలకు ఆర్థికంగా స్థిరత్వం కలగడంతో పాటు వారి ఆదాయం పెరుగుతుందని, దీని ద్వారా గ్రామీణ మహిళల ఆర్థిక సాధికారతకు కూడా తోడ్పాటు లభిస్తుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత అధికారులు డిఆర్డిఓ తో సమన్వయం చేసుకొని అవసరమైన అర్హతలు, లైసెన్సులు, శిక్షణ, ఇతర ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేసి ప్రతి క్లస్టర్‌లో ఎరువుల విక్రయ కేంద్రం స్థాపనకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాబోయే సాగు సీజన్‌కు ముందుగానే ఈ కేంద్రాలను ఏర్పాటు చేయడం ద్వారా రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు సకాలంలో అందుబాటులోకి రావడమే కాకుండా వ్యవసాయ ఉత్పాదకత పెరగడానికి కూడా దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్డివో జిల్లా వ్యవసాయ అధికారి, సహాయ వ్యవసాయ సంచాలకులు, వ్యవసాయ ప్రాజెక్ట్ మేనేజర్లు, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలను అధికారులు పక్కా యాక్షన్ ప్లాన్ తో సమర్థవంతంగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 07 ( ప్రజాజ్యోతి ) :** ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వివిధ శాఖల అధికారులు వారి పరిధిలో గల కార్యక్రమాలను పక్కా యాక్షన్ ప్లాన్ తో క్షేత్ర స్థాయిలో సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. 99 రోజుల కార్యక్రమాలకు సంబందించి వివిధ శాఖల అధికారులు రూపొందించిన యాక్షన్ ప్లాన్ ని క్షేత్ర స్థాయిలో నిర్వహించే విధానం పైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వివిధ శాఖల అధికారులతో శనివారం కలెక్టరెట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కి సంబందించిన 99 రోజుల కార్యకలాపాలను క్షేత్ర స్థాయి లో పక్కాగా అమలు పరచాలన్నారు. ప్రతీ శాఖ ప్రభుత్వ ఆదేశాలను తూ చ తప్పకుండ పాటిస్తూ 99 రోజుల కార్యక్రమాలని దిగ్విజయంగా జిల్లాలో పూర్తయ్యేలా కృషి చేయాలి అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్, డీసీపీ రాజమహేంద్ర నాయక్, విద్య, వైద్య, వ్యవసాయ, ఇరిగేషన్, విద్యుత్, రవాణా తదితర శాఖలకి సంబందించిన అధికారులు పాల్గొన్నారు.

## సమాజంలో మీడియా పాత్ర కీలకం

- ఎస్సై మహేష్



**ఏటూర్ నాగారం మార్చి 07 ప్రజా జ్యోతి** సమాజంలో మీడియా పాత్ర కీలకమని ఏటూరునాగారం ఎస్ఐ మహేష్ అన్నారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఆయన స్థానిక జర్నలిస్టులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న మంచి–చెడులను ప్రజలకు చేరవేయడంలో మీడియా ప్రధాన పాత్ర పోషిస్తుందని అన్నారు. ప్రజలకు సరైన సమాచారాన్ని అందించడంలో మీడియా బాధ్యతగా వ్యవహరించాలని, అపోహాలు తప్పుడు వార్తలు వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పోలీస్ శాఖ . మీడియా పరస్పర సహకారంతో పని చేస్తే సమాజంలో శాంతి భద్రతలు మరింత బలపడతాయని తెలిపారు. అలాగే ప్రజల సమస్యలు, స్థానిక అంశాలు అధికారుల దృష్టికి తీసుకువచ్చే విషయంలో మీడియా ఎంతో కీలకమని పేర్కొన్నారు. పోలీస్ శాఖ కార్యక్రమాలు, చట్టాలపై అవగాహన కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో మీడియా సహకారం అవసరమని అన్నారు. ఈ సమావేశంలో స్థానిక జర్నలిస్టులు పాల్గొని పలు అంశాలపై ఎస్ఐ మహేష్ తో చర్చించారు ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే ఐజేయు ములుగు జిల్లా ఉపాధ్యక్షులు గంపల శివ. ఏటూర్ నాగారం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అఫ్జల్. ప్రధాన కార్యదర్శి ఆలువాల శ్రీనివాస్. జర్నలిస్టులు వసంత శ్రీనివాస్. జూపాక కృష్ణ. పెంద్యాల ప్రభాకర్. బొడ సత్యం. బట్టు గోపి. చటమట గంగాధర్. అక్తర్ పాషా. కుదురుపాక రాజేష్ .ప్రణయ్. మదరీ సురేష్. శ్రీనివాస్. ప్రవీణ్. రాజు. శివలింగం. ప్రమోద్. లకుమయ్య. తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణాభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర కీలకం..!

- -ఎంపిడిఓ కాసర్ల రవీందర్
- -గ్రామ పంచాయతీ వార్డు సభ్యులకు శిక్షణ ముగింపు.. సర్టిఫికెట్లు అందజేత..



**సంగెం,మార్చి07(ప్రజాజ్యోతి):** గత ఐదు రోజులుగా సంగెం మండల పరిషత్ కార్యాలయంలో కొన సాగుతున్న గ్రామ పంచాయతీ వార్డు సభ్యుల మొదటి విడత శిక్షణ కార్యక్రమం ముగిసింది.ఈ సందర్భంగా ఎంపీడీఓ కాసర్ల రవీందర్ మాట్లాడుతూ..గ్రామీణాభివృద్ధి,పారదర్శక పరిపాలన,పంచాయతీ రాజ్ వ్యవస్థలో వార్డు సభ్యుల పాత్ర పై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసిందని తెలిపారు.గ్రామాల అభివృద్ధి కోసం ప్రణాళికలు రూపొందించడం,నిధుల వినియోగం,ప్రజా సమస్యల పరిష్కారం,పారిశుధ్య చర్యలు సంక్షేమ పథకాల అమలు అంశాల పై సభ్యులకు వివరించినట్లు పేర్కొన్నారు.ప్రజలతో సమన్వయం పెంపొందించుకుని పారదర్శకంగా పని చేయాలని సభ్యులకు సూచించారు.అనతరం వార్డు సభ్యులకు సర్టిఫికెట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా మండల పంచాయితీ అధికారులు,వివిధ గ్రామాల వార్డు సభ్యులు,తదితరులు పాల్గొన్నారు

## ఉత్తమ గేయ రచయితగా ఎంపికైన తాళ్లపల్లి నందకిశోర్ గౌడ్



**గణపురం ప్రజాజ్యోతి మార్చ్ 07** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే గద్దర్ 2025 అవార్డు కు కుబేర చిత్రానికి గాను ఉత్తమ గేయ రచయిత విభాగంలో ఎంపికైన గణపురం మండల కేంద్రానికి చెందిన తాళ్లపెల్లి నందకిశోర్ ఒక రచయితగా ఈ గొప్ప ఘనత సాధించడం అందరికీ ఎంతో గర్వకారణం. మీ కలం నుండి భవిష్యత్తులో మరిన్ని అద్భుతమైన గీతాలు జాలువారాలని, మీరు మరెన్నో శిఖరాలను అధిరోహించాలని మనస్పూర్తిగా గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## ఎంజీఎం హైస్కూల్లో ఘనంగా ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**గణపురం ప్రజాజ్యోతి మార్చ్ 07** గణపురం మండలం చెల్పూర్ మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని ఎంజీఎం హైస్కూల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాలకు చెందిన విద్యార్థిని, విద్యార్థుల మాతృమూర్తులు పాఠశాల ఉపాధ్యాయినిలకు మేనేజ్మెంట్ వివిధ రకాల పాటలు, ఆటలు ,డ్యాన్స్ సంబంధిత వివిధ రకాల పోటీలు నిర్వహించడంతో ఉత్సాహంగా పాల్గొని విద్యార్థుల కేరింతలు, చప్పట్ల మధ్య అధ్యంతం ఆహ్లాదకరంగా వేడుకలు కొనసాగించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ ప్రతి ఏటా మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం మహిళలు సాధించిన విజయాలను గౌరవించడానికి, సమాజానికి వారు చేసిన సేవలను గుర్తించడానికి జరుపుకుంటామని 2026 మహిళా దినోత్సవ సంవత్సరాన్ని 'గివ్ టు గెయిన్ 'అనే ప్రచార థీమ్ గా ఐక్యరాజ్యసమితి ప్రకటించిన సందర్భంగా మహిళలంతా సమ్మిళిత సమాజాన్ని సృష్టించి, ఔచిత్యం ,సాధికారతను సాధించి సమాజ శ్రేయస్సును పురోగతి దిశలో సాగే విధంగా కృషి చేయాలని తెలియజేశారు. అనంతరం వివిధ రకాల పోటీలలో గెలుపొందిన మహిళా మణులకు బహుమతులు అందజేశారు. డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి, సిలువేరు శ్రీనివాస్, ప్రిన్సిపల్ మధుకర్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

## ఈ వేసవి కి తాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టాలి

- ధర్మరావుపల్లిలో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక




**నల్లబెల్లి, మార్చి 07(ప్రజా జ్యోతి):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన .ప్రగతి ప్రణాళిక'లో భాగంగా శనివారం మండలంలోని ధర్మరావుపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ముష్క పోషాలు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తొలుత ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లక్ష్యాలపై సిబ్బంది, ప్రజాప్రతినిధులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం పంచాయతీ కార్యాలయ ప్రాంగణాన్ని శుభ్రపరిచి పారిశుద్ధ్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పోషాలు మాట్లాడుతూ ముంచుకొస్తున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామంలో తాగునీటి ఎద్దడి కలగకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. పైపులైన్ల లీకేజీలను అరికట్టడంతో పాటు, ప్రజలకు ఎక్కడా నీటి ఇబ్బందులు కలగకుండా నిరంతరం పర్యవేక్షించాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వేణుమాధవ్, ఉప సర్పంచ్ ఇప్ప స్వరూప, వార్డు సభ్యులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, సీఏ, వీఓ, ఎఫ్ఏ, మల్టీ పర్పస్ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలారోగ్యంతో చెలగాట మాడుతున్న మినరల్ వాటర్ ప్లాంటుల యజమానులపై చర్యలు తీసుకోవాలి

- మినరల్ వాటర్ పేరుతో గ్రామాలలో అడ్డగోలుగా దోపిడి
- ఆర్ ఓ వాటర్ ను (రివర్స్ ఆస్మాసిస్)ప్యూరిఫైడ్ వాటర్ గా చేసి మినరల్ వాటర్ పేరుతో అమ్మకాలు
- మినరల్ వాటర్ తాగిన ప్రజలకు ఒళ్ళు నొప్పులు, కీళ్ల నొప్పులు, మినరల్స్ లోపం తోఇబ్బందులు
- వేసవిలో కాసులు కురిపిస్తున్న బిజినెస్
- తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు
- ప్రజా ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్న వాటర్ ప్లాంట్ వ్యాపారులు
- పుట్టగొడుగుల్లా వేలుస్తున్న మినరల్ వాటర్ ప్లాంట్లు
- మినరల్ వాటర్ లో అసలు మినరల్స్ ఉన్నాయా ?
- ప్రజల నమ్మకాలను సొమ్ము చేసుకుంటున్న మినరల్ వాటర్ ప్లాంట్ లు
- ఇష్టారాజ్యాంగ మినరల్ వాటర్ పేరుతో ఆర్వో నీటిని సప్లై చేస్తూ లక్షల్లో దోపిడి
- మినరల్ వాటర్ తాగిన ప్రజలకు
- జాయింట్ పెయిన్స్ ,ఒళ్ళు నొప్పులు, నీరసంతో ఇబ్బందులు పడుతున్న వైనం
- వాటర్ ప్లాంట్లను సందర్శించని అధికారులు, పర్యవేక్షణ కరువు



**రాయపర్తి మార్చి 07 ప్రజా జ్యోతి** వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని వివిధ గ్రామాలలో పుట్ట గొడుగుల వలే వెలుస్తున్న మినరల్ వాటర్ ప్లాంట్లు, జనరల్ వాటర్నే మినరల్ వాటర్ గా ప్రజలను నమ్మిస్తూ లక్షల్లో దోపిడి చేస్తు ప్రజల ఆరోగ్యంతో చేలగాటము ఆడుతున్న వ్యాపారులు. మినరల్ వాటర్ ప్లాంట్ల పేరుతో బావులకు మోటార్లను బిగించి రివర్స్ ఆస్మాసిస్ పద్ధతిలో ఉప్పు నీటిని, పనికి రాని నీటిని వేల లీటర్ల నీటిని, వందల లీటర్లుగా మార్చి టిడిఎస్ వ్యాల్యూను తగ్గించి అస లైనా నీటిలో ఉండే మినరల్స్ ను వడగట్టి పీల్చి పిప్పి చేసి నీటి లోని వ్యర్ధ పదార్థాలను బయటకు పంపి 0.0001 పర్సంటేజ్ కి సన్నని రంధ్రాలు ఉండే ఫిల్టర్ల ద్వారా వడకట్టి నీటిలో ఉండే అసలైన మినరల్స్ సోడియం, క్యాడ్మియం, లెడ్ (సీసం) ఫ్లోరైడ్ లాంటి మినరల్స్ తో పాటు క్యాల్షియం ,పొటాషియం, ఫ్లోరిను, క్లోరైడ్బి లాంటి మినరల్స్ ను శుద్ధిత నీటి పేరుతో వడగట్టి, వడగట్టి అసలు మినరల్స్ లేని వాటర్ ను మినరల్ వాటర్ అంటూ గ్రామాల్లో తిరిగి ఒక్కో క్యాను కు 20 రూపాయలు వసూలు చేస్తూ లక్షలు సంపాదిస్తున్న ప్లాంట్ల యజమానులను ఇదేమిటనీ అని ప్రశ్నించే వారే కరువయ్యారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మన పూర్వీకుల కాలంలో బావినీరు , చెరువు నీరు తాగి ఆరోగ్యవంతంగా ఉన్న ప్రజలు నేడు స్వచ్ఛమైన వాటర్ పేరుతో ఎలాంటి మినరల్స్ లేని వాటర్ వాడి రోగాల బారిన పడుతున్న అధికారులుపట్టించుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.అసలైన స్వచ్ఛమైన నీటికి టి డి ఎస్(టోటల్ డిజాల్వ్డ్ సాలిడ్స్ )వ్యాల్యూ 50 నుండి 250 ఉండవలసి ఉండగా ఆర్వో సిస్టం ద్వారా 1000 నుండి 2000 టిడిఎస్ ఉన్న నీటిని 50 టి డి ఎస్ ఎ వచ్చేవరకు కుదించి వడగట్టి వడగట్టి ఎలాంటి, రుచి లేని, మినరల్స్ లేని, ఎలక్ట్రోలైట్లు.లేని నీటిని అడ్డగోలుగా విక్రయిస్తూ ప్రజల ఆరోగ్యం పై చేలగాటం ఆడుతున్నారు. అలాగే స్వచ్ఛమైన నీటికి ఉండవలసిన పీహెచ్ వాల్యూ 6.5 నుండి 8 .5 వరకు ఉండాల్సి ఉండగా ఇదేమీ ఖాతర్ చేయకుండా ఇష్టరీతిగావిక్రయిస్తున్నారు. మండలంలోని రాయపర్తి, మైలారం, ఉకల్, పెరిక వేడు, కొత్తూరు, బంధానాపెల్లి, గ్రామాలలో శుద్ధిత నీటి పేరుతో అడ్డగోలుగా విక్రయిస్తూ దోపిడి చేస్తున్నారని ప్రజలు ఆవేదనా వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి మినరల్స్ లేని మినరల్ వాటర్ ను తో ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని మండల అధికారులు స్పందించి గ్రామీణ త్రాగునీటి సరఫరా అధికారులు, వైద్యాధికారులు,ఫుడ్ సేఫ్టీ అధికారులతో నీటిని పరీక్షింపజేసి, స్వచ్ఛమైన నీటినీ ప్రజలకు అందించాలని బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారూ.



## గ్రీన్ వుడ్ పాఠశాలలో 20 వ వార్షికోత్సవ వేడుకలు






**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మార్చి07 (ప్రజా జ్యోతి )** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని గ్రీన్ వుడ్ పాఠశాలలో 20వ వార్షికోత్సవ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన విద్యా భవిష్యత్తుకు గట్టి పునాది అన్నారు.గ్రీన్ వుడ్ పాఠశాల లో విద్యనభ్యసించిన ఎందరో విద్యార్థులు ఉన్నత స్థానాల్లో ఉన్నారని దీనికి పాఠశాల క్రమశిక్షణతో అందుతున్న విద్యే కారణమని అన్నారు.గత 20 సంవత్సరాలుగా ప్రతీ సంవత్సరం మంచి ఉత్తీర్ణత సాధిస్తూ అంచెలంచెలుగా ఎదుగుతున్న పాఠశాల నేడు ఉన్నత ప్రమాణాలతో విద్యానందిస్తున్నారని దీనికి శ్రీనివాస్ రెడ్డి స్వయం కృషి అభినందనీయమని అన్నారు. చదువుతున్న విద్యార్థులు ప్రస్తుతం ఉన్నత చదువులు చదివి వివిధ దేశాల్లో స్థిరపడ్డారని ఆయన అన్నారు. పాఠశాలలో క్రమశిక్షణతో కూడిన విద్యను అందిపుచ్చుకుని విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు దృఢ సంకల్పంతో నేడు పాఠశాలలో నమ్మకమైన నాణ్యత మైన విద్యా బోధనలతో కలలను సహకారం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. తెలంగాణ రాష్ట్రంలోనే గ్రీన్ వుడ్ పాఠశాల కు గుర్తింపు రావాలని ఆయన ఆకాంక్షించారు.అలాగే రాబోవు రోజుల్లో ఏ ఐ రంగంలో ఉన్నత స్థాయిలో నిలపడానికి కృషి చేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముబీన్ తోపాటు మండల పాత్రికేయులను శాలువాతో సత్కరించి సన్మానించారు అనంతరం పాఠశాలలో విద్యార్థులతో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.ఈ కార్యక్రమంలో సర్పంచ్ హసీనా బానో అక్బర్ ఖాన్, ఉప సర్పంచ్ తుంగల శ్రీజ,మాజీ జెడ్పిటిసి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి, మాజీ ఎంపిటిసి ఆకుతోట సుధాకర్, నాయకులు ఆన్కారి ప్రకాష్. పాఠశాల కరస్పాండెంట్ చీర్ల శ్రీనివాస రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు చీర్ల శ్రీనివాసరెడ్డి, డైరెక్టర్ ఆకుతోట రాజ్ కుమార్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# జాతర ఆదాయం లో అవినీతి, అక్రమాలు

- దేవుడి సొమ్మును దేవుడికే ఖర్చు పెట్టాలి.
- ఏఎంసీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య.



**వర్ధన్నపేట మార్చి 7, ప్రజా జ్యోతి.** వరంగల్ జిల్లా, వర్ధన్నపేట మండలం, కట్రీయాల గ్రామంలోని శ్రీ మల్లిఖార్జున దేవాలయం జాతర నిర్వహణలో అవినీతి, అక్రమాలు జరిగాయని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య ఆరోపించారు. ఈ విషయాలను ప్రజలకు తెలియజేయడానికి మీడియా ద్వారా లేఖ విడుదల చేసినట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగ సందర్భంగా జనవరి 14, 15, 16 తేదీల్లో దేవాలయంలో జాతర నిర్వహిస్తారని, చివరి రోజు గ్రామ ఒగ్గు పూజారులు మల్లన్న, ఎల్లమ్మ దేవుళ్లకు పట్నాలు నిర్వహిస్తారని తెలిపారు. అయితే ఈ దేవాలయం ఎండోమెంట్ పరిధిలో లేకపోయినా గ్రామ సర్పంచ్ ఎలాంటి తీర్మానం చేయకుండా దేవాలయ కమిటీని ఏర్పాటు చేసినట్లు ఆయన ఆరోపించారు. కమిటీ చైర్మన్‌గా చెవ్వల్ల స్వామిని నియమించి 12 మంది సభ్యులతో కమిటీ ఏర్పాటు చేసి, గ్రామ పంచాయతీ కార్యదర్శి లేని సమయంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలోకి ప్రవేశించి ప్రభుత్వ అధికారులకు మాత్రమే ఉపయోగించే రౌండ్ సీల్ ను ఉపయోగించుకున్నారని నరుకుడు వెంకటయ్య పేర్కొన్నారు. ఈ చర్య చట్టవిరుద్ధమని ప్రశ్నించారు. జాతర ద్వారా వచ్చిన ఆదాయాన్ని కమిటీ చైర్మన్ వద్దే ఉంచుకుని, లెక్కలు అడిగిన వారికి దుర్భాషలాడుతూ బెదిరించారని ఆరోపించారు. పత్రికల్లో కథనాలు వచ్చిన తరువాత కమిటీ సభ్యులు లెక్కల జాబితాను గ్రామ వాట్సాప్ గ్రూప్‌లో పెట్టారని తెలిపారు. కమిటీ చూపించిన లెక్కల ప్రకారం జాతరకు మొత్తం ₹90,418 ఆదాయం వచ్చిందని, ₹1,05,660 ఖర్చు అయినట్లు చూపించి ₹15,242 లోటు బడ్జెట్ చూపారని పేర్కొన్నారు. అయితే ఆ లెక్కల్లో కారు కిరాయి ₹6,700, పెట్రోల్ ₹750, డీజే ₹5,000, గ్రామ సిబ్బందికి కూలీలు ₹1,400, వర్ధన్నపేట పోలీస్ స్టేషన్ ఖర్చు ₹3,800 వంటి అంశాలు చేర్చడం అనుమానాస్పదమని విమర్శించారు. దేవాలయ కార్యక్రమాల్లో డీజే అవసరం ఏమిటి? పోలీస్ స్టేషన్ ఖర్చు ఎందుకు చూపించారు? గ్రామ పంచాయతీ సిబ్బందికి కూలీలు ఎందుకు ఇచ్చారు? అంటూ ఆయన ప్రశ్నించారు. దేవుడి సొమ్మును దేవాలయ అభివృద్ధికే వినియోగించాలనే నిబంధనలను కమిటీ ఉల్లంఘించిందని అన్నారు. ఈ వ్యవహారంపై 05-03-2026న వర్ధన్నపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు నరుకుడు వెంకటయ్య తెలిపారు. కమిటీ చైర్మన్, సభ్యులు మరియు కమిటీ నియామకంలో పాత్ర వహించిన సర్పంచ్‌పై విచారణ జరిపి కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## కస్తూర్బా పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే నాగరాజు.



**వర్ధన్నపేట మార్చి 7, ప్రజా జ్యోతి.** వరంగల్ జిల్లా, వర్ధన్నపేట మండలం, ఇల్లంద గ్రామం లోని కస్తూర్బా బాలికల పాఠశాలను ఎమ్మెల్యే నాగరాజు ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులతో మాట్లాడి వారికి అందుతున్న సదుపాయాల గురించి వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులకు ఇంకా ఎలాంటి సదుపాయాలు అవసరమో అడిగి తెలుసుకుని, విద్యా ప్రమాణాలు మెరుగుపడేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అలాగే విద్యార్థులకు మంచి విద్యతో పాటు అవసరమైన మౌలిక వసతులు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. పాఠశాలలో భోజనం, వసతి, తరగతి గదులు మరియు ఇతర సదుపాయాలను పరిశీలించి, ఎక్కడైనా లోపాలు ఉంటే వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. విద్యార్థులు మంచి విద్యను అభ్యసించి భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దావత్-ఏ-ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**వర్ధన్నపేట మార్చి 7, ప్రజా జ్యోతి** వరంగల్ జిల్లా, వర్ధన్నపేట మండలం పరిధి లోని ఇల్లంద గ్రామంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ అధ్యక్షుడు మొహమ్మద్ చోటే ఆధ్వర్యంలో నిర్వహించిన దావత్-ఏ-ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే నాగరాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ రంజాన్ మాసం పవిత్రత, త్యాగం, సహనం మరియు సేవా భావానికి ప్రతీక అని అన్నారు. ఉపవాస దీక్ష ద్వారా మనిషిలో నియంత్రణ, పరస్పర గౌరవం మరియు సోదరభావం పెరుగుతాయని తెలిపారు. సమాజంలో అన్ని మతాల వారు పరస్పర గౌరవంతో, ఐక్యతతో జీవించాలనే సందేశాన్ని రంజాన్ పండుగ అందిస్తుందని పేర్కొన్నారు. దేశంలో మత సామరస్యాన్ని కాపాడుతూ అందరూ కలిసి ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక మైనారిటీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## "విద్యాభారతి హైస్కూల్".. లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం..!



**సంగెం, మార్చి07 (ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని విద్యాభారతి హైస్కూల్లో శనివారం రోజున విద్యార్థులు ఉపాధ్యాయులుగా స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మినుముల రాజు మైదంశెట్టి చంద్రరావు మాట్లాడుతూ..విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు.జీవితంలో ఏమి కావాలో విద్యార్థి దశలోనే నిర్ణయించుకోవాలని తద్వారా అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చని వారన్నారు.అదేవిధంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోశాల మధు మాట్లాడుతూ..విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివినప్పుడే అనుకున్న లక్ష్యం సాధిస్తారని,ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో ఉన్న భయం పోయి బోధన పై పట్టు సాధిస్తారని అన్నారు.స్వయం పరిపాలన దినోత్సవంలో ప్రిన్సిపాల్ గా ఈ.వర్షిత్,జిల్లా విద్యాశాఖ అధికారిగా కే.రేష్మన్,మండల విద్యాశాఖ అధికారిగా కే.శ్రీకృష్ణ,ఆర్జెడిగా పి.విగ్నేష్‌తో పాటు మరి కొంతమంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా పదవి బాధ్యత నిర్వహించారు.ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు కూడా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్,సురేష్,ఉష,దివ్య,రాధిక,సంధ్య,హారిక,అనిత,మౌనిక,ఊహ,మధులిత,భావన, ఉన్నారు

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

- సిద్ధార్థ విద్యా సంస్థల అధినేత్రి కంది విజయ గోపాల్ రెడ్డి.



**చెన్నారావుపేట మార్చి 7 (ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలోని సిద్ధార్థ హై స్కూల్ లో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ముందస్తుగా ఘనంగా నిర్వహించారు. మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తూ అన్ని రంగాలలో రాణించాలని సిద్ధార్థ విద్యాసంస్థల అధినేత్రి కంది విజయ గోపాల్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆమె కేక్ కట్ చేసి ఉపాధ్యాయులకు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ..మహిళ ఒక శక్తి స్వరూపిణి అని, మహిళ లేనిదే ప్రపంచం లేదని కొనియాడారు.సమాజంలో మహిళలకు సముచిత గౌరవం లభించినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమన్నారు.మహిళల అభ్యున్నతి కోసం ప్రభుత్వాలు మరిన్ని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, వారిని ఆర్థికంగా, సామాజికంగా ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అండెం కరుణాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు కుండె రోజా రాణి, బొజ్జ స్వప్న, పతకమురి శైలజ, నామాల సృజన, కొండపర్తి దివ్యజ్యోతి, దొంతి స్రవంతి, కాచవరపు సంధ్య, శిరీష, కవిత, లావణ్య, స్వాతి, పద్మ, జ్యోతి, రమాదేవి, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి సర్పంచ్ చేయూత

- 50 కిలోల బియ్యం పంపిణీ.



**చెన్నారావుపేట మార్చి 7 (ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలోని రాజీవ్ నగర్ కాలనీకి చెందిన గ్రామ పెద్ద బర్ల దేవదాస్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ కంది శ్వేత కృష్ణ చైతన్య రెడ్డి, మానవతా దృక్పథంతో స్పందించి 50 కేజీల బియ్యాన్ని ఇవ్వగా, కాలనీవాసులు ఆ కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ రెండో పెద్దమనిషి కొంకటి రవి, వార్డు సభ్యులు కొమ్ముల పూల బాబు, కందిక సునీల్, బొల్లపల్లి మల్లస్వామి, జంగిలి సమ్మయ్య, కందిక ప్రవీణ్, పృథ్వీరాజ్, జంగిలి ఏసోబు, బారపాక నవీన్, మందుల సాగర్, ఆకులపల్లి సుదర్శన్, సాదు రవి, మిల్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన- స్వచ్ఛంద సేవ

- స్వచ్ఛంద సేవలో పాల్గొన్న ఎంపీడీవో, ప్రజా ప్రతినిధులు



**ఖానాపురం /మార్చి 6 (ప్రజా జ్యోతి)** ఖానాపురం మండలం లో ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా శనివారం ఎంపీడీవో వనపర్తి అద్వైత ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులు స్వచ్ఛంద సేవా కార్యక్రమం చేపట్టారు. మండల కార్యాలయంతో పాటు, రాగంపేట, కొత్తూరు గ్రామపంచాయతీ పరిధి లోని అంగన్వాడీ కేంద్రాలను శుభ్రపరచారు. కార్యక్రమంలో సర్పంచులు ఎలగందుల రాజు, జాటోత్ వినోద్ కుమార్, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్ లు పాల్గొన్నారు.

## వార్డు మెంబర్లకు అవగాహన సదస్సు

- బాధ్యతలకు సంబంధించిన కరదీపికల పంపిణీ.
- ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీడీఓ శివానంద్.



**చెన్నారావుపేట మార్చి 7(ప్రజా జ్యోతి )** చెన్నారావుపేట మండల కేంద్రంలోనీ రైతు వేదికలో గ్రామ పంచాయతీ వార్డు మెంబర్లకు నిర్వహించిన ఓరియెంటెషన్ శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపీడీఓ శివానంద్ ముఖ్య అతిథిగా హాజరై వార్డు సభ్యులకు దిశానిర్దేశం చేశారు.వార్డు సభ్యులు తమ పరిధిలోని సమస్యలను గుర్తించి, అభివృద్ధి పనుల్లో క్రియాశీలక పాత్ర పోషించాలని ఎంపీడీఓ సూచించారు.ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను చేరవేయడంలో వార్డు సభ్యుల బాధ్యత కీలకమని ఆయన పేర్కొన్నారు.శిక్షణలో భాగంగా సభ్యులకు వారి విధులు, బాధ్యతలకు సంబంధించిన కరదీపికలను బుక్కలను పంపిణీ చేశారు.శిక్షణ పొందిన సభ్యులు తమ వార్డుల అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులు,పంచాయతీ కార్యదర్శులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీని పారిశుద్ధ్య రహిత గ్రామంగా తీర్చిదిద్దడం నా లక్ష్యం

- వీధులను శుభ్రం చేసిన గ్రామ పంచాయతీ సిబ్బంది
- సర్పంచ్ గారే సహేంద్ర బిక్షపతి,వార్డు సభ్యులు గ్రామ ప్రజలు




**రాయపర్తి మార్చి 7 ప్రజా జ్యోతి** రాయపర్తి గ్రామంలోని అన్ని వీధులను శుభ్రం చేయించి పారిశుధ్య రహిత గ్రామంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని రాయపర్తి గ్రామ సర్పంచ్ గారె సహేంద్ర బిక్షపతి అన్నారు. శనివారం వరంగల్ జిల్లా రాయపర్తి మేజర్ గ్రామపంచాయతీలోని 14 వార్డులలోని వీధులను ప్రజా పాలన _ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్య చరణ ప్రణాళికలో భాగంగా గ్రామ పంచాయతీ పాలకవర్గంతో కలిసి వారు శుభ్రం చేయించారు. కార్యక్రమం లో ఉప సర్పంచ్ మచ్చ రమేష్, నూనె అనూష అనిలు, గారే కళ్యాణి వార్డు సభ్యులతో కలిసి రాయపర్తి బస్టాండ్ సెంటర్ హనుమాన్ సెంటర్ రజక కాలనీ ఎస్సీ కాలనీ బీసీ కాలనీ తదితర వార్డులలో స్వచ్ఛత కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. గ్రామపంచాయతీ సిబ్బంది పంచాయితీ కార్యదర్శి వల్లే వినోద్, కరోబారూ రామచంద్రయ్య, సంపత్ రాజు సిబ్బంది పాల్గొన్నారు.

# అక్కరాజుపల్లి పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**తరిగొప్పుల మర్చి 07 ప్రజాజ్యోతి :** తరిగొప్పుల మండలంలోని అక్కరాజుపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరిత రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం మధుసూదన్ రెడ్డి హాజరై విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులే ఒక రోజు ఉపాధ్యాయులు, అధికారులుగా బాధ్యతలు స్వీకరించి పాఠశాల నిర్వహణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎంఈఓగా మంచినీళ్ల అవంతిక, హెచ్ఎంగా గాలి భరత్ బాధ్యతలు నిర్వహించారు. అలాగే ఉపాధ్యాయులుగా పి. సంజయ్, జి. హారిక, జి. పవన్, ఆర్. అభయ్, బి. ప్రకాష్, జి. కార్తీక్ వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధిస్తూ తమ ప్రతిభను చాటుకున్నారు. అదేవిధంగా పాఠశాలలో పలు కార్యక్రమాలు, గేమ్స్ నిర్వహించడంతో పాటు ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ర్యాంకులు, బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరిత రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాభావం పెంపొందించేందుకు స్వయం పరిపాలన దినోత్సవం వంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు,ఉమేష్ కుమార్ మహేందర్ లలిత విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వన ప్రవేశంతో ముగిసిన నాగులమ్మ మహా జాతర

- ఐదు రోజులుగా సాగిన మహా జాతర
- భారీగా తరలివచ్చిన ఆదివాసీలు, భక్తులు
- ఆదివాసీ సాంప్రదాయ బద్ధం గా ఐదు రోజులు ప్రత్యేక పూజలు






**మంగపేట మార్చి 07 ప్రజాజ్యోతి.** మంగపేట మండలం వాగొడ్డుగూడెం గ్రామపంచాయతీ పరిధిలో గల లక్ష్మీ నర్సాపూర్ గ్రామంలో జరిగిన మహా జాతర నాగులమ్మ వన ప్రవేశం తో ముగిసింది. ఐదు రోజుల పాటు జరిగిన ఈ జాతర ములుగు జిల్లా తో పాటు తెలంగాణ లోని పలు జిల్లాలు, మహారాష్ట్ర, ఛత్తీస్ ఘడ్ రాష్ట్రాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై నాగులమ్మ అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. జాతర చివరి రోజున మణిరూపంలో ఉన్న నాగులమ్మ అమ్మవారికి, సదాలమ్మ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసిన పూజారులు గండోర్రె గుట్టకు నాగులమ్మ ను, ఎర్రట్ల గుట్టకు సదాలమ్మ ను డోలు వాయిద్యాల నడుమ సాగనంపారు. ఈ సందర్భంగా భక్తులు చల్లగా కాపాడమని నాగులమ్మ కు వేడుకున్నారు. అమ్మవార్ల వనప్రవేశం తో జాతర ముగిసింది . ఈకార్యక్రమం లో ఆలయ ధర్మకర్త, మెనిజింగ్ ట్రస్టీ ప్రధాన పూజారి బాడిశ రామకృష్ణ స్వామి పూజ కార్యక్రమాలను పర్యవేక్షించగా నాగులమ్మ ఆలయ ప్రధాన పూజారి బాడిశ నాగరమేష్ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించగా పూజారులు సోడి సత్యం, కుర్సం పుల్లయ్య, కట్టం సమ్మక్క, చౌళం భవాని, మడకం సుప్రజ, పోలిశెట్టి స్వరూప, వడ్డెలు కోర్స శ్రీకాంత్, మూయబోయిన శివ, తుర్స చిన్నబ్బాయి, కారం రాజేష్ పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి కులపెద్దలు కుర్సం విష్ణుమూర్తి,మడకం రాజేశ్వర్ రావు, చౌళం వెంకటేశ్వర్లు ,కొమరం మాధవ రావు,కొమరం పాపారావు, ఇరప రామకృష్ణ,ఇందారపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**జాతర కు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్య వాదములు– ఆలయ మేనేజింగ్ ట్రస్ట్/ఆలయ ధర్మ కర్త–బాడిశ రామకృష్ణ స్వామీజీ.**

ఐదు రోజులగా సాగిన నాగులమ్మ మహా జాతరకు సహకరించిన ప్రింట్ మీడియా మిత్రులకు,ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు,విద్యుత్ శాఖ అధికారులకు,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్త్ నిర్వహించిన ఏటూర్ నాగారం సీఐ అనుముల శ్రీనివాస్, మంగపేట టివి ఆర్ సూరి, రాజకీయ నాయకులకు, అధికారులకు, ఆదివాసి కులపెద్దలకు, జాతర లో మెడికల్ క్యాంపు నిర్వహించిన బ్రాహ్మణపల్లి పిహెచ్ సి సిబ్బందికి నాగులమ్మ ఆలయ ధర్మకర్త ,ఆలయ ప్రధాన పూజారి బాడిశ రామకృష్ణ స్వామీజీ మరియు పూజారులు వడ్డెలు పేరు పేరున ధన్యావాదాలు తెలిపారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

- మంత్రి కొండా సురేఖతో కలిసి పాల్గొన్న గుండు చందన పూర్ణచందర్
- 42వ డివిజన్లోని 5 గురు ముస్లిం మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ
- డివిజన్లోని ఆర్పీలు, ఓబీలు, అంగన్వాడీ టీచర్లు, ఆశా ఉద్యోగులు, మహిళా పారిశుధ్య కార్మికులను సన్మానించిన గుండు చందన పూర్ణచందర్






**వరంగల్ సిటీ, మార్చి 07 (ప్రజాజ్యోతి):** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని(మార్చి08) పురస్కరించుకొని శనివారం నగరంలోని శివనగర్ సాయి కన్వెన్షన్ హాల్ లో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మాత్యులు కొండ సురేఖ మురళీధర్ రావు, గౌరవ అతిథిగా గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, ప్రత్యేక అతిథిగా జిల్లా కలెక్టర్ సత్యశారద, జి డబ్ల్యూ ఎం సి డిప్యూటీ కమిషనర్ ప్రసన్నా రాణి, జిల్లా మైనార్టీ మేనేజర్ డాక్టర్ రమేష్ తో పాటు 42 వడివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, ఇతర కార్పొరేటర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండా సురేఖ మాట్లాడుతూ మహిళల అభ్యున్నతి కొరకు మహిళలు స్వయం ఉపాధి పొందడానికి గాను తెలంగాణ రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెడుతున్నదని అన్నారు. గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ వరంగల్ నగరంలోని మహిళా సోదరీమణులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ సందర్భంగా 42వ డివిజన్ కు సంబంధించిన 5 గురు ముస్లిం మైనార్టీ మహిళలకు మంత్రి కొండా సురేఖ, మేయర్ గుండు సుధారాణి, కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ ల చేతుల మీదుగా ఉచితంగా కుట్టు మిషన్ల అందించినారు. అనంతరం మంత్రి ఆదేశానుసారం 42 డివిజన్లోని జి డబ్ల్యూ ఎం సి మెప్మా కు చెందిన ఆర్ పి లను, ఓబి లను, అంగన్వాడి టీచర్లను, ఆశా ఉద్యోగులను, పారిశుద్ధ్య మహిళా కార్మికులను మరియు కాంగ్రెస్ పార్టీ నాయకురాలు మంతెన సునీత, మునుకుంట్ల విజయ లను కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ శాలువాలతో సత్కరించి సన్మానం చేసినారు. ఆర్పీలు, ఓబీలు, అంగన్వాడీ టీచర్లు, ఆశా ఉద్యోగులు, మహిళా పారిశుధ్య కార్మికులందరూ కలిసి 42 డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ గారిని శాలువాలతో సత్కరించినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకురాలు మంతెన సునీత, మునుకుంట్ల విజయ, శానిటరీ జవాన్ అశోక్ లతోపాటు మెప్మా కు చెందిన ఆర్పిలు, ఓబీలు, అంగన్వాడి టీచర్లు, ఆశా ఉద్యోగులు, మహిళా పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడమే మా లక్ష్యం

- చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్

**నర్సంపేట మార్చి 8 (ప్రజా జ్యోతి )** నర్సంపేట మున్సిపల్ పర్యటనలో భాగంగా నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు పెద్దలు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు మున్సిపల్ పరిధిలోని 3వ వార్డు కౌన్సిలర్ ముత్తినేని వెంకన్న తో కలిసి శనివారం పర్యటించిన నర్సంపేట మున్సిపాలిటీ చైర్ పర్సన్ శ్రీమతి పెండెం లక్ష్మీరామానంద్ వైస్ చైర్మన్ గంధం నరేందర్ గుప్తా అనంతరం మాట్లాడుతూ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్ మాట్లాడుతూ వార్డులో పర్యటిస్తున్నప్పుడు వార్డు ప్రజలతో మాట్లాడుతూ సమస్యలపై అధ్యయనం చేయడం జరుగుతుందన్నారు, వార్డులో పర్యటిస్తున్నప్పుడు స్థానిక కౌన్సిలర్ ముత్తినేని వెంకన్న మా దృష్టికి తీసుకువచ్చిన ప్రతి సమస్య ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో తీరుస్తామన్నారు, వార్డు తోపాటు మున్సిపల్ పరిధిలోని నెలకొన్న తాగునీటి సమస్య, రోడ్లు, డ్రైనేజీలు ఇతర సమస్యలను దశలవారీగా పూర్తి చేస్తామన్నారు, పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే గౌరవ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో 4వ వార్డు కౌన్సిలర్ బీరం భరత్ రెడ్డి, సానిటేషన్ ఎస్సై శ్యామ్, వాటర్ సప్లై ఇంచార్జ్ కాట శ్రీను, వార్డు ఆఫీసర్ యుగేందర్, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కాట ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు లోడే రాజు, కంచు రవి, పూజారి సారంగం,కంచర్ల వెంకన్న, దండిగ రమేష్,పోతేరాజు బాబు, జన్ను మురళీ,వేల్పుల కృష్ణ, కోరే మల్లేష్,తదితరులు పాల్గొన్నారు.



# "గివ్ టు గెయిన్" మహిళాదినోత్సవ ఇతివృత్తం

కార్మిక ఉద్యమం నుండి పుట్టుకొచ్చిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం వెనుక 108 సంవత్సరాల చరిత్ర ఉంది మానవ మనుగడకు మూలం స్త్రీ శక్తి మహిళల సాధికారతకు గుర్తుగా, మహిళలు ఎదుర్కొనే సమస్యల ఫలితంగా,వివక్షతకు వ్యతిరేకంగా కార్మిక ఉద్యమం నుండి పుట్టిందే మహిళా దినోత్సవం.1908 లో మెరుగైన జీవితం, తక్కువ పనిగంటలు,పురుషులతో సమానమైన వేతనం, ఓటు హక్కులను కోరుతూ న్యూయార్క్ లో ప్రదర్శనలు నిర్వహించగా ఆ ప్రదర్శనల ఫలితంగా మొదట 1908లో జాతీయ మహిళా దినోత్సవం ఏర్పడింది1910 ప్రతీ సంవత్సరం ఏదో ఒకరోజు అంతర్జాతీయ స్థాయిలో మహిళా దినోత్సవం జరుపుకోవాలని సూచించిన మహిళ –క్లారా జెట్కిన్ 1910 కోపెన్ హగ్ లో జరిగిన ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆఫ్ వర్కింగ్ ఉమెన్స్ సదస్సులో ఆమె ప్రతిపాదన చేయగా దానిని 100మంది పలు దేశాలకు చెందిన మహిళలు ఏకగ్రీవంగా అంగీకరించారు. దాని ఫలితంగా అంతర్జాతీయ మహిళాదినోత్సవాన్ని ఆనాడు జరిపినారు. 1913 మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకోవాలని నిర్ణయించగా కొన్ని దేశాల్లో యాంటి సెక్సిజం డే గా , ఇంకొన్ని దేశాల్లో వివక్ష వ్యతిరేక దినోత్సవంగా ఇంకొన్ని దేశాల్లో సివిల్ అవేర్ నెస్ డే గా మహిళల హక్కులకై సమ్మె ప్రారంభించిన రోజును పిలుస్తున్నారు.1917లో రష్యా మహిళలు ఆహారం –శాంతి నినాదం చేస్తూ సమ్మె ప్రారంభించారు. రష్యా వారు అనుసరించే జూలియస్ క్యాలెండర్ ప్రకారం సమ్మె ప్రారంభించిన రోజు ఫిబ్రవరి –23(ఆదివారం) ఇప్పుడు అమలులో ఉన్న గ్రెగోరియన్ క్యాలెండర్ ప్రకారం అది మార్చి 8 వ తారీఖు. సమ్మెలు పోరాటాల ఫలితంగా 1975 సం॥ లో ఐక్యరాజ్య సమితి ప్రతీ సంవత్సరం ఒక ప్రధాన ఇతివృత్తాన్ని ఎంచుకోవాలని ఆదిశగా అభివృద్ధి సాధించాలని నిర్ణయించి 1975 సంవత్సరాన్ని "గతాన్ని వేడుక చేసుకోవడం భవిష్యత్తుకు ప్రణాళికలు రచించుకోవడం" అనే ఇతివృత్తంతో మార్చి 8 ని అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా అధికారికంగా ప్రకటించింది. కాగా 2026 సంవత్సరానికి "గివ్ టు గెయిన్" ఒకరికి సహాయం చేసుకుంటూ కలసి ముందుకుసాగడం " అను ఇతివృత్తాన్ని ఎంచుకున్నారు ఈ ఇతివృత్తం అందరి ప్రయోజనం సమాజ పురోగతిని సూచిస్తుంది. 2011 మార్చి 8 న శతాబ్ది వేడుకలు జరుగగాఅమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా మార్చి నెలను "మహిళల చరిత్ర "నెలగా ప్రకటించారు. మరి శతాబ్ది ఉత్సవాలు జరిగినా పూర్తిగా లింగ సమానత్వం సాధించలేదు మహిళలు .వ్యాపారం ,రాజకీయం వంటి రంగాలలో ఇప్పటికీ మహిళలు సమాన స్థాయిలో లేరు. రోజు రోజుకీ మహిళల పట్ల అత్యాచారాలు ,హింస ,వేదింపులు పెరుగుతూనే ఉన్నాయి. మహిళలకు రక్షణ చట్టాలైన 1948 కనీస వేతన చట్టం ,1961వరకట్న నిషేధ చట్టం,1976 సమాన వేతన చట్టం ,2005 గృహహింస నిరోధ చట్టం ,2013 నిర్భయ చట్టం ఇలా ఎన్నో చట్టాలు హక్కులు ఉన్నా మహిళలు మతం, ఆచారం, సంస్కృతి, వరకట్నం సమస్యల పేరిట హత్యలకీ లైంగిక అత్యాచారానికీ ఆహుతైపోతూనేవున్నారు. "నస్త్రీస్వాతంత్ర్యమర్హతి" అన్నమాటల సత్యాన్ని గ్రహించి"యత్రనార్యంతి పూజ్యంతే తత్రరమంతి దేవతా" అన్న మాటలు నిజమవ్వాలంటే స్త్రీలకి గుర్తింపు ముందుగా ఇంటిలోనుండే మొదలవ్వాలి బయట అందలాలెక్కినా ఇంట్లో ఆదరింపు గుర్తింపు లేక ఎందరో మహిళలు వేదనకు గురియవుతుంటేకాలు బయటపెట్టిన మగువపై కామాంధులు డేగకన్నేస్తుంటే నరమృగాలకోరల్లో చిక్కుకొని కాలం కా టుకు బలియయ్యే అబలలు ఎందరో. మహిళా దినోత్సవం వేళ మాత్రమే మహిళలకు పెద్దపీటవేసి అందలాలనెక్కించే నేటి సమాజ ఆలోచనా విధానంలో మార్పు రావాలి. "మాతృవత్ పరదారేషు" "అన్నది నిజమై ఆంక్షల సంకెళ్ళు త్రెంచబడితే సాగిపోయే మహిళకు ఆకాశమే హద్దు...



రచయిత
అడ్డగూడి ఉమాదేవి,
తెలుగు అధ్యాపకురాలు,
9908057980,
వరంగల్.

## గడ్డి కనకయ్య కుటుంబాన్ని పరామర్శించిన రెయిన్బో యూత్ అసోసియేషన్

**తరిగొప్పుల మర్చి 07 ప్రజాజ్యోతి :** అక్కరాజుపల్లి గ్రామానికి చెందిన గడ్డి కనకయ్య హార్ట్ అటాక్ తో మృతి చెందడం గ్రామంలో విషాదాన్ని నింపింది. కనకయ్య మరణంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబం పెద్ద దిక్కును కోల్పోవడం చాలా బాధాకరమని గ్రామస్థులు తెలిపారు.ఈ విషయం తెలుసుకున్న రెయిన్బో యూత్ అసోసియేషన్ సభ్యులు మృతుని కుటుంబాన్ని పరామర్శించి తమ సానుభూతిని తెలియజేశారు. రెయిన్బో యూత్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు జొన్నగోని రవీందర్ ఆధ్వర్యంలో సభ్యులు కలిసి గడ్డి కనకయ్య కుటుంబాన్ని పరామర్శించి 25 కేజీల బియ్యం మరియు నిత్యావసర సరుకులను అందజేసి తమ వంతు సహాయం చేశారు.ఈ సందర్భంగా రెయిన్బో యూత్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు జొన్నగోని రవీందర్ మాట్లాడుతూ, కనకయ్య మృతి గ్రామానికి తీరని లోటు. కుటుంబం పెద్ద దిక్కును కోల్పోవడం చాలా బాధాకరం. ఈ కష్ట సమయంలో వారి కుటుంబానికి ధైర్యం చెప్పడం మన బాధ్యత. అందుకే మా యూత్ సభ్యులతో కలిసి చిన్న సహాయం అందించాము. భవిష్యత్తులో కూడా అవసరం వచ్చినప్పుడు రెయిన్బో యూత్ అసోసియేషన్ ఎల్లప్పుడూ వారి కుటుంబానికి అండగా ఉంటుంది" అని తెలిపారు.ఈ కార్యక్రమం సభ్యులు బొగం అనూప్ అంకం రాజు జొన్నగోని రాజు పాల్గొన్నారు.



## రేవంత్ రెడ్డి, సీతక్క చిత్రపటాలకు క్షిరాభిషేకం



**ఏటూర్ నాగారం మార్చి 07 ప్రజా జ్యోతి** ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ధనసరి అనసూయ డాక్టర్ సీతక్క చిత్రపటాలకు క్షిరాభిషేకం చేశారు. ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం మండల కేంద్రంలోనీ ఓడవాడ లో మంత్రి సీతక్క చొరవతో రెండున్నర కోట్ల రూ. నిధులతో మంజూరైన నూతన సీసీ రోడ్డు పనులను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించిన సందర్భంగాములుగు డీసీసీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచనమేరకు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు. మండల ఇంచార్జి ఇర్సవడ్ల వెంకన్న ఆధ్వర్యంలోఏజెన్సీ ప్రాంత ప్రజల అభివృద్ధి అభ్యున్నతకై ములుగు నియోజకవర్గానికి నిధుల వరద కురిపిస్తున్న మంత్రి ధనసరి అనసూయ సీతక్క ధన్యవాదాలు తెలిపారు.ముక్కెర లాలయ్య ఇంటి నుండి కరకట్ట వరకు సీసీ రోడ్ & సైడ్ డ్రైనేజీ పనులుప్రజల అవసరాలకు తగ్గట్టుగా అభివృద్ధి పనులు చేస్తున్న మంత్రి సీతక్క కృషి పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ ఏటూర్ నాగారం ప్రజలు కృతజ్ఞతలు, తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్,మండల నాయకులు చిటమట రఘు, గంపల శివ. ఆత్మ చైర్మన్ కర్ల అరుణ,జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య,మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య,మాజీ జడ్పీటీసీ ఎండీ వలియాభి సలీం,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పీపుల్స్ ప్రోగ్రెస్ ట్రస్ట్ వారి ఉచిత విద్యను సద్వినియోగం చేసుకోవాలి



ఏటూర్ నాగారం మార్చి 07 ప్రజా జ్యోతి పీపుల్స్ ప్రోగ్రెస్ ట్రస్ట్ వారి ఉచిత విద్య ను సద్వినియోగం చేసుకోవాలినీ జిల్లా అధ్యక్షుడు పొడేం సమ్మయ్య అన్నారు.యూ టి ఆఫ్.ఎస్ ఆఫ్ ఐ.ఆధ్వరంలో పీపుల్స్ ప్రోగ్రెస్ ట్రస్ట్ వారి ఉచిత విద్య పోస్టర్ ను శనివారం ఏటూరు నాగారం జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో గోడపత్ర ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ సందర్భంగా యుటీఎఫ్ జిల్లా అధ్యక్షులు పోడెం సమ్మయ్య , ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కోకిల బాలు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే నిరుపేద విద్యార్థులకు పీపుల్స్ ప్రోగ్రెస్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ప్రైవేట్ పాఠశాలలో 6,7 తరగతులకు అడ్మిన్స్ కొరకు దరఖాస్తు జరుగుతున్నవి. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా కోరుతున్నాము.దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేది మార్చి 08.తల్లితండ్రులు లేని పిల్లలకు మొదటి ప్రాధాన్యత ఉంటుంది.ప్రవేశ పరీక్ష మార్చి 15 ఆదివారం ఏటూరునాగారం లో జిల్లా పరిషత్ పాఠశాలలో ఉంటుంది. అన్నారు.పూర్తి వివరాలు కు ములుగు జిల్లా కమిటీ. సంప్రదించవలసిన నెంబర్లు 9441273852, 9491823397, 9705626060, 9440633262

## నేటి నుంచి హెచ్.పి.వి వ్యాక్సినేషన్ ప్రారంభం

- ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలి
- వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు



**వరంగల్ సిటీ, మార్చి 07(ప్రజా జ్యోతి):** ప్రభుత్వం ప్రవేశపెట్టిన గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ రాకుండా వ్యాధి నిరోధక టీకా (హెచ్ పి వి)14 సంవత్సరాల పైబడి 15 సంవత్సరాల లోబడి ఉన్న బాలికలకు ఇవ్వడానికి ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నర్సంపేటలో గౌరవ ప్రజాప్రతినిధులు, కలెక్టర్ ఆధ్వర్యంలో మార్చి 8 నుంచి ప్రారంభిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వరంగల్ జిల్లాలో మొత్తం 9824మంది బాలికలను గుర్తించామన్నారు. సోమవారము నుండి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ వర్ధన్నపేట, ఎంజీఎం, సీకేఎం వరంగల్ లో ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహిస్తామని, దశలవారీగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వ్యాక్సినేషన్ ప్రారంభించి కొన్ని నెలల తర్వాత రొటీన్ వ్యాక్సినేషన్ గా మారుస్తామని తెలియజేశారు. ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ ప్రకాష్ పర్యవేక్షణ చేస్తూ వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందితో ప్రజలలో అవగాహన కల్పిస్తామని తెలిపారు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి అర్హత కలిగిన కిషోర బాలికలకు వ్యాక్సినేషన్ వేయించి వారిని అనారోగ్యానికి గురి కాకుండా బాధ్యత వహించాలని అన్నారు. వ్యాక్సినేషన్ కార్యక్రమానికి సంబంధించి అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఈ సందర్భంగా తెలియజేశారు.

## ఫుడ్ సేఫ్టీ అధికారుల ఆకస్మిక తనిఖీలు



**వర్ధన్నపేట మార్చి 7 ప్రజా జ్యోతి** వరంగల్ జిల్లా, వర్ధన్నపేట పట్టణంలోని గాయత్రి కిరాణా షాపులో ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఈ తనిఖీలు చేపట్టారు.తనిఖీల సమయంలో షాపులో నిల్వ ఉంచిన నువ్వుల్లో పురుగులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. దీంతో నువ్వుల శాంపిళ్లను సేకరించి పరీక్షల కోసం హైదరాబాద్‌లోని ఫుడ్ ల్యాబ్‌కు పంపనున్నట్లు ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ కృష్ణమూర్తి తెలిపారు.ఆహార భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, నిబంధనలను అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. పట్టణంలో ఆహార పదార్థాల నాణ్యతపై నిరంతరం తనిఖీలు కొనసాగిస్తామని కూడా తెలిపారు.

## నెక్కొండ సబ్‌స్టేషన్‌లో విద్యుత్ వినియోగదారుల ఫోరం అదాలత్

**నెక్కొండ, మార్చి 7 (ప్రజాజ్యోతి)** నెక్కొండ మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ ఆవరణలో శనివారం విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక లోకల్ కోర్టు నిర్వహించారు. ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 1:50 గంటల వరకు జరిగిన ఈ కార్యక్రమంలో వినియోగదారుల నుండి పలు ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా పెండింగ్‌లో ఉన్న వివిధ విద్యుత్ సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. పరిష్కారం కాని సమస్యలకు సంబంధించి వినియోగదారుల నుండి లిఖితపూర్వక ఫిర్యాదులను స్వీకరించి, వాటి అంచనాల కోసం ఉన్నతాధికారులకు పంపినట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిజిఆర్ఎఫ్ ఛైర్మన్ మాట్లాడుతూ విద్యుత్ సమస్యల పట్ల వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యుత్ వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, భద్రతా ప్రమాణాల గురించి వివరించారు. వినియోగదారులకు ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.



## జయముఖి కాలేజీలో అంతర్జాతీయ,మహిళా,దినోత్సవం

- విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు



**నర్సంపేట మార్చి 8 (ప్రజా జ్యోతి)** నర్సంపేట, ముగ్దుంపురం తాలూకా లీగల్ సర్వీసెస్ అథారిటీ నర్సంపేట ఆధ్వర్యంలో జయముఖి కళాశాలలో లీగల్ అవేర్నెస్ క్యాంపు నిర్వహించడం జరిగిందిఈ సమావేశం కాలేజీ హెచ్ఓడి డీన్ హమీద్ పాషా వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రావు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది, ఈ సదస్సుకు హాజరైన న్యాయవాదులు దొంతి సాంబయ్య, టి.సునీత, దాస్యం.రంగనాథ స్వామిలు మాట్లాడుతూ ఈరోజుల్లో విద్యార్థులు తప్పుడు వ్యసనాలకు అలవాటు పడి కొన్ని కొన్ని కేసులలో ఇన్వాల్వ్ అవుతున్నారని అట్టి కేసులకు నేరాలకు విద్యార్థిని విద్యార్థులు దూరంగా ఉండి వారి బంగారు భవిష్యత్తును కాపాడుకోవాలని తెలిపారు, ఇట్టి సదస్సుకు చెన్నారావుపేట సబ్ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఎక్కువగా సైబర్ క్రైమ్స్, డ్రంక్ అండ్ డ్రైవ్ అదే విధంగా మత్తు పానీయాలకు అలవాటు పడుతూ, మొబైల్ వాడకం తమ జీవితాలను అన్యాయం చేసుకుంటున్నారని తెలిపారు, కొన్ని కొన్ని సందర్భాలలో తెలిసో తెలియకో తప్పులు చేసి ఫోక్సో కేసులలో కూడా ఇన్వాల్వ్ అవుతూ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఒకసారి ఒక విద్యార్థి మీద కేసు నమోదు అయితే అది తన తనతో పాటు తన కుటుంబాన్ని మొత్తం ఇబ్బందులకు గురి చేస్తుందని కాబట్టి విద్యార్థులు చట్టపరంగా చట్ట పరిధిలో జీవించి మంచి భారత పౌరులుగా ఎదగాలని ఈ సమాజానికి మంచి సందేశం ఇవ్వాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో అథారిటీ సిబ్బంది,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

## దోమల నివారణ తో ప్రజారోగ్యం మెరుగుపడుతుంది

- సర్పంచ్ కాకులమర్రి శ్రీలత



**ఏటూరునాగారం, ప్రజా జ్యోతి మార్చి 07**దోమల నివారణ తో ప్రజారోగ్యం మెరుగుపడుతుందినీ ఏటూర్ నాగారం గ్రామ సర్పంచ్ కాకులమర్రి శ్రీలత అన్నారు.ఏటూరునాగారాన్ని ఆదర్శవంతమైన స్వచ్ఛమైన పంచాయతీగా తీర్చిదిద్దే లక్ష్యంతో, మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కాకుల మర్రి శ్రీలత శనివారం క్షేత్రస్థాయిలో విస్తృత పర్యటన చేపట్టారు.దుకాణదారులకు రోడ్డుపై చెత్త వేస్తే కఠిన చర్యలు!సర్పంచ్ స్వయంగా ప్రతి దుకాణాన్ని సందర్శించి, వ్యాపారులకు పారిశుధ్యంపై అవగాహన కల్పించారు. "మీ వ్యాపార స్థలం ముందే కాదు, రోడ్డుపై కూడా చెత్త లేకుండా చూడటం మీ బాధ్యత" అని స్పష్టం చేశారు.డస్ట్ బిన్లు తప్పనిసరిగా వాడాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై జరిమానాలు విధిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు.అనంతరం డ్రైనేజీల పరిశీలన సిబ్బందికి దిశానిర్దేశంగ్రామంలోని అంతర్గత ప్రధాన డ్రైనేజీ కాలువలను సర్పంచ్ నిశితంగా పరిశీలించారు. ఎక్కడైనా నీరు నిలిచి ఉన్నా లేదా చెత్త పేరుకుపోయినా వెంటనే స్పందించి క్లీన్ చేయాలని సిబ్బందిని ఆదేశించారు. డ్రైనేజీలు సాఫీగా ప్రవహించేలా చూడటం వల్ల దోమల నివారణ ప్రజారోగ్యం మెరుగుపడుతుందని ఆమె పేర్కొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కేవలం పంచాయతీ సిబ్బంది వల్లే గ్రామం శుభ్రంగా ఉండదు, ప్రజలు వ్యాపారులు తమ వంతు బాధ్యతగా సహకరించాలి మన ఏటూరునాగారాన్ని సుందరంగా మార్చుకుందాం అని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, రమాదేవి,ఉపసర్పంచ్ ,పర్వతాల ఎల్లయ్య తాడూరి రఘు,కాకులమర్రి అరుణ స్థానిక వార్డు సభ్యులు గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ 2026 - జ్యోతి ప్రజ్వలన

- గంట రవి కుమార్, గోగుల రాణా ప్రతాప్ రెడ్డి



**నర్సంపేట మార్చి 8 (ప్రజా జ్యోతి)** పండిట్ దీన్ దయళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా బియాన్ –2026భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా నర్సంపేట గ్రామీణ, పట్టణ మండలాలలో నిర్వహించిన పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్–2026 మండల కార్యశాల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ మొదటి రోజున మండల కార్యశాలలో మొదటగా జ్యోతి ప్రజ్వలన చేసి మొదటి కాలాంశం ప్రారంభించారు.ఈ సందర్భంగా గంట రవికుమార్ భారతీయ జనతా పార్టీ యొక్క సైద్ధాంతిక పునాది ప్రధానంగా ఏకాత్మ మానవతావాదం,హిందుత్వ,సాంస్కృతిక జాతీయవాదం, జాతీయ సమగ్రత ఏకత్వం, సామాజిక ఆర్థిక విధానాలు అనే అంశాల గురించి కార్యకర్తలకు వివరించారు.ఇది బిజెపి యొక్క అధికారిక సిద్ధాంతం.1965లో పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ దీనిని ప్రతిపాదించారు. ఇది మనిషిని కేవలం ఆర్థిక జీవిగా కాకుండా, శరీరం, మనస్సు, బుద్ధి మరియు ఆత్మల కలయికగా పరిగణించి, సమాజంలోని చిట్టచివరి వ్యక్తికి కూడా ఫలాలు అందాలని (అంత్యోదయ) ఆకాంక్షిస్తుందని తెలిపారు.బూత్ ప్రతిష్ట, మన్ కీ బాత్ కార్యక్రమం పై సందేశం అందించిన డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి. బూత్ స్థాయి నుంచి బీజేపీని బలోపేతం చేయాలనిపార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి కోరారు.సంస్థాగతంగా బలంగా ఉన్నప్పుడే ఎన్నికలలో ఆశించిన ఫలితాలు వస్తాయని ఆయన అన్నారు. బర్కత్‌పురలోని బీజేపీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. బూత్ కమిటీల నిర్మాణం ఉంటేనే పార్టీ పూర్తి స్థాయిలో బలోపేతమవుతుందన్నారు.మన్ కీ బాత్ కార్యక్రమం పై సందేశం ప్రజలతో పంచుకోవడం మన దేశ ప్రధాని గొప్ప నిర్ణయం అని అన్నారు, దేశం లో పరిస్థితి గురించి తన మనసులో మాటాను ప్రజలతో చేర్చుకోవడం అనేది గొప్ప విషయం అని అన్నారు ఈ కార్యక్రమం లో పోగ్రామ్ కన్వీనర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బన్న ప్రభాకర్,కాంటెస్టెడ్ అభ్యర్థి కంభం పాటి పుల్లారావు,వడ్డేపల్లి నర్సింహా రాములు, జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్,బీజేపీ ఫ్లోర్ లీడర్ జూలూరు రోజా రాణి,కట్ల రాంచందర్ రావు, పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, రూరల్ అధ్యక్షులు తనుగుల అంబేద్కర్,జూలూరి మనీష్‌గౌడ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ గంగిడి మహేందర్, పొదిల్లా రాంచందర్ సీనియర్ నాయకులు గడ్డం ఆంజనేయులు,మాల్యాల వినయ్ కుమార్,పృధ్వి రాజ్, బీజేపీ కార్యకర్తలు,బూత్ అధ్యక్షులు వివిధ మోర్చా నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మహిళల హామీలపై కాంగ్రెస్ సర్కార్‌పై మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఫైర్

- మాట ఇచ్చి మర్చిపోవడం నాయకత్వమా



**నర్సంపేట మార్చి 8 (ప్రజా జ్యోతి)** అంతర్జాతీయ మహిళా దినోత్సవం అనేది ప్రపంచవ్యాప్తంగా మహిళల గౌరవం, సాధికారతను గుర్తు చేసే రోజు. కానీ మహిళల పేరుతో ఎన్నికల సమయంలో గొప్ప హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయకుండా మరిచిపోతే ఆ దినోత్సవం అసలు అర్థం కోల్పోతుందని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి మహిళకు నెలకు రూ.2500 ఆర్థిక సహాయం అందిస్తామని ఘనంగా ప్రకటించిందని గుర్తు చేశారు. అలాగే పెళ్లి సమయంలో మహిళలకు తులం బంగారం అందిస్తామని హామీ ఇచ్చిందని పేర్కొన్నారు. ఈ రెండు హామీలు మహిళల్లో భారీ ఆశలను కలిగించాయని తెలిపారు.గ్రామాల్లోనూ, పట్టణాల్లోనూ మహిళలు ఈ పథకాలపై పెద్ద ఎత్తున ఆశలు పెట్టుకున్నారని చెప్పారు. కుటుంబ ఖర్చులకు కొంత భరోసా లభిస్తుందని, పెళ్లిళ్ల సమయంలో తులం బంగారం పథకం కుటుంబాలపై ఉన్న ఆర్థిక భారాన్ని తగ్గిస్తుందని భావించారని పేర్కొన్నారు.అయితే ఎన్నికలు ముగిసిన తర్వాత పరిస్థితి పూర్తిగా మారిపోయిందని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.2500 ఆర్థిక సహాయం పథకం అమలు విషయంలో గానీ, తులం బంగారం హామీ విషయంలో గానీ ప్రభుత్వం ఎలాంటి స్పష్టత ఇవ్వకపోవడం మహిళల్లో తీవ్ర నిరాశను కలిగిస్తోందని అన్నారు.ఓట్లు కావాల్సినప్పుడు మహిళల పేరుతో హామీలు ఇవ్వడం, అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళల ఆశలను మరిచిపోవడం కాంగ్రెస్ పార్టీ నైజమని పెద్ది సుదర్శన్ రెడ్డి మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో ప్రజలతో ఇచ్చిన మాటకు విలువ ఉండాలని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు కేవలం ప్రచార నినాదాలు కావని స్పష్టం చేశారు.ముఖ్యంగా మహిళలకు సంబంధించిన హామీలను అమలు చేయకపోతే అది సమాజానికి తప్పుడు సంకేతాన్ని ఇస్తుందని అన్నారు. మహిళల సాధికారత గురించి పెద్ద పెద్ద ప్రసంగాలు చేయడం సులువు కానీ మహిళల జీవితాల్లో నిజమైన మార్పు తీసుకు రావడం కోసం తీసుకునే నిర్ణయాలే అసలు పరీక్ష అని వ్యాఖ్యానించారు.రూ.2500 ఆర్థిక సహాయం పథకం అమలు అయితే ఎన్నో కుటుంబాలకు ఆర్థిక భరోసా లభించేదని తెలిపారు. మహిళలకు స్వతంత్ర ఆర్థిక బలం పెరిగి, పిల్లల చదువు, కుటుంబ అవసరాలకు ఆ డబ్బు ఉపయోగపడేదని అన్నారు.అలాగే పెళ్లి సమయంలో తులం బంగారం అందించే పథకం అమలు అయితే పేద కుటుంబాలకు పెద్ద ఉపశమనం లభించేదని పేర్కొన్నారు.

ఇక మహిళల సంక్షేమం విషయంలో గతంలో తీసుకున్న నిర్ణయాలను కూడా ఆయన గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో మహిళల గౌరవాన్ని దృష్టిలో పెట్టుకుని బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని, అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ మహిళలకు 24 రకాల డిజైన్లతో, వివిధ రంగులతో చీరలు పంపిణీ చేయడం ద్వారా వారికి ప్రత్యేక గౌరవం కల్పించారని అన్నారు.అయితే ప్రస్తుత రేవంత్ ప్రభుత్వం మాత్రం మహిళలకు ఒకటే రంగు, ఒకటే డిజైన్ ఉన్న చీరలు పంపిణీ చేసి తన గుర్తింపు తెచ్చుకునే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. మహిళల అభిరుచులను, గౌరవాన్ని పరిగణలోకి తీసుకోకుండా ఒకే తరహా చీరలు ఇవ్వడం ద్వారా ప్రభుత్వం కేవలం ప్రచారం కోసమే కార్యక్రమాలు నిర్వహిస్తోందనే భావన కలుగుతోందని అన్నారు.గ్రామాల్లో మహిళలు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులు అందరికీ తెలిసిన విషయమేనని చెప్పారు. కుటుంబాన్ని నడిపించడంలో మహిళల పాత్ర ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.కుటుంబ ఖర్చులు, పిల్లల చదువు, ఆరోగ్యం వంటి బాధ్యతలు ఎక్కువగా మహిళల భుజాలపై ఉంటాయని తెలిపారు.అలాంటి పరిస్థితుల్లో మహిళలకు ఇచ్చిన ఆర్థిక సహాయం, తులం బంగారం హామీలు అమలు అయితే వారి జీవితాల్లో చిన్న కానీ కీలకమైన మార్పు వచ్చేదని అన్నారు. కానీ ఇప్పటివరకు ఆ హామీల అమలు విషయంలో ప్రభుత్వం ఎలాంటి స్పష్టత ఇవ్వకపోవడం మహిళల్లో అనుమానాలను కలిగిస్తోందని విమర్శించారు.మహిళల పేరుతో రాజకీయాలు చేయడం సులువు కానీ మహిళల కోసం నిజంగా పని చేయడం నాయకత్వానికి అసలు పరీక్ష అని పేర్కొన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా పెద్ద సభలు నిర్వహించడం, ప్రసంగాలు చేయడం సులువు కానీ ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే అవన్నీ కేవలం రూపకల్పనలుగానే మిగిలిపోతాయని అన్నారు. మహిళలు పూలదండలు కాదు సమాధానం కోరుతున్నారని అన్నారు. ప్రసంగాలు కాదు...హామీల అమలు కావాలని కోరుతున్నారని పేర్కొన్నారు.ప్రభుత్వం మహిళల అభివృద్ధి గురించి నిజంగా ఆలోచిస్తే ముందుగా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.ప్రతి మహిళకు రూ.2500 ఆర్థిక సహాయం,అలాగే పెళ్లి సమయంలో తులం బంగారం పథకం ఎప్పుడు అమలు చేస్తారో ప్రభుత్వం వెంటనే స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.మాటలు చెప్పడం సులువు కానీ మాట నిలబెట్టుకోవడం కష్టమని అన్నారు. కానీ అదే నిజమైన నాయకత్వమని పేర్కొన్నారు.మహిళల అభివృద్ధి అంటే కేవలం ఒక వర్గం అభివృద్ధి కాదు,అది మొత్తం సమాజ అభివృద్ధి అని చెప్పారు. మహిళలు బలంగా ఉంటే కుటుంబం బలంగా ఉంటుందని, కుటుంబం బలంగా ఉంటే సమాజం బలంగా ఉంటుందని అన్నారు.ఈ రోజు మహిళలు ఒకే ప్రశ్న అడుగుతున్నారని చెప్పారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన రూ.2500 హామీ ఎక్కడ పెళ్లి సమయంలో తులం బంగారం హామీ ఎప్పుడు అమలు చేస్తారు.ప్రభుత్వం ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. మహిళల ఓట్లతో అధికారంలోకి వచ్చి మహిళల సమస్యలపై మౌనం పాటించడం ప్రజాస్వామ్యానికి తగదని విమర్శించారు.ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు పూలు అందించడం కంటే వారికి ఇచ్చిన హామీలను అమలు చేయడమే గొప్ప గౌరవమని అన్నారు.హామీలు ఇవ్వడం కాదు హామీలు నిలబెట్టుకోవడమే ప్రజాస్వామ్యానికి గౌరవం అని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు.

# గ్రంధాలయ చైర్మన్ ములుగు ప్రజలకు క్షమాపణ చెప్పాలి

- - ములుగు మున్సిపల్ ప్రతిపక్ష కౌన్సిలర్లు



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):** ములుగు మున్సిపాలిటీ ప్రజల మనోభావాలు దెబ్బ తినేవిధంగా మాట్లాడినందుకు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బేషరతుగా ములుగు ప్రజలకు క్షమాపణ చెప్పాలని ప్రతిపక్ష మున్సిపల్ కౌన్సిలర్లు డిమాండ్ చేశారు.ఈమేరకు శనివారం వారు మాట్లాడుతూ..ములుగు ప్రజలు ఎవరి గురించి ఏమీ అనుకుంటున్నారో అందరికీ తెలిసని అన్నారు.ములుగు మున్సిపాలిటీ టెండర్లకు గ్రంధాలయం చైర్మన్ కు ఎటు వంటి సంబంధం ఉందో అర్థం కావడం లేదని,గ్రంధాలయం సంబంధించిన ఫండ్స్ గురించి మేమన్న అడిగామా అని ప్రశ్నించారు.ఆయన అంతలా ఉలిక్కి పడడానికి కారణం ఏమిటో అర్థం కావడం లేదని,ములుగు మున్సిపాలిటీ అనేది ఆయనకు సంబంధించిన శాఖ కాదని,దీని గురించి ఎందుకు జోక్యం చేసుకుంటున్నారో అర్థం కావడంలేదని విమర్శించారు.మేము ప్రత్యేకించి ఏ రాజకీయ పార్టీని వ్యక్తిగతంగా చూపించినట్లు మాట్లాడ లేదని,ఇది రాజకీయ చర్చ కాదని,ములుగు మున్సిపాలిటీలో అభివృద్ధి ఫండ్స్ అంటే మున్సిపాలిటీ ప్రజలకు సంబంధించిన సొత్తు అని,ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజాప్రతి నిధులం కాబట్టి ఎక్కడెక్కడ ఏఏ అభివృద్ధి పనులు చేయాలో వాటి మీద అవగాహనతో ఫండ్స్ ను అభివృద్ధికి ఉపయోగించే విధంగా అధికారం కౌన్సిలర్లకు ఉందని అన్నారు.ఆ బాధ్యతతోనే జిల్లా కలెక్టర్ కు, ములుగు మున్సిపల్ కమిషనర్ కు మా విన్నపాన్ని తెలియజేసుకున్నామని తెలిపారు.కొంత మంది అంతా నాకే తెలుసనే ఉద్దేశంతో అవగాహన లేకుండామాట్లాడుతున్నారని మున్సిపాలిటీలలో టెండర్ ప్రక్రియ చేపట్టాలంటే దాని కంటే ముందుగా మున్సి పాలిటీలోని కౌన్సిలర్లు ప్రతిపాదించాలని అన్నారు. గ్రంధాలయ సంస్థ చైర్మన్ చెప్పినట్టు 19న ములుగు మున్సిపాలిటీ బాడీ ఏర్పడలేదు.కాని నిధులను పక్కదారి పట్టించే విధంగా వారి ఇష్టానుసారంగా హడా వుడిగా టెండర్లను పిలిచారు ఆ టెండర్లలో ఎవరు ముందుకు రాకపోవడం వల్ల అదే టెండర్లను రెండవసారి 26,27న మరలా టెండర్లను పిలవడం జరిగింది.అప్పటికి ములుగు మున్సిపాలిటీ జనరల్ బాడీ ఏర్పడిందని, అందరూ విధులలో ఉన్నారని తెలిపారు.అసలు టెండర్ల పూర్తి వివరాలు పనుల బడ్జెట్ తెలుపకుండా టెండర్లను రీ కాల్ చేశారని, టెండర్లను ఎప్పుడైనా ఏ కారణంతోనైనా క్యాన్సల్ చేసి ఆయ పనుల బడ్జెట్ మీద పునఃసమీక్షించి మరల టెండర్లను పిలిచే అవకాశం డిపార్ట్మెంట్ కు ఉంటుందని, అదే అధికారబాధ్యత కొత్తగా ప్రజలచే ఎన్నుకోబడిన కౌన్సిలర్లకు ఆయా పనులపై బడ్జెట్ పై పునఃసమీక్షించి టెండర్లకు మరల పిలవాలని కోరడం జరిగిందని అన్నారు. దానిలో మాకు అవగాహన లేనిది ఏముందని, గ్రంథాలయ చైర్మన్ ఇష్టాను సారంగా మాట్లాడాల్సిన అవసరం ఏముంటుందని ప్రశ్నించారు.తెలంగాణలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ పార్టీ పూర్వపు బిఆర్ఎస్ పార్టీ పిలిచిన టెండర్లను రద్దు చేసి మరలకొత్తగా టెండర్లను పిలిపించింది మీరు కాదా అని ఇవ్వాల అన్ని మరిచి పోయి అన్ని తెలుసు అనే విధంగా గ్రంథాలయ చైర్మన్ మాట్లాడడం సరైనది కాదని విమర్శించారు.ఉన్నత చదువులు చదివిన వారికి కేటాయించే గ్రంథాలయ చైర్మన్ పదవి లారీ క్లీనర్స్ కు ఇస్తే ఇలాగే అవగాహన లేకుండా మహిళా కౌన్సిలర్స్ ను కించపరిచే విధంగా మాట్లాడుతున్నాడని విమర్శించారు. నీవు పూర్వం ఏమి చేసేవాడివో ములుగు ప్రజలకు తెలుసని,ప్రభుత్వం ఏర్పడ్డాక ఏమి చేస్తున్నావో తెలుసని,ప్రభుత్వం పోతే మరల ఏం చేస్తావో ములుగు మున్సిపాలిటీ ప్రజలందరికీ పూర్తిగా తెలుసని,ములుగు ప్రజలు అన్ని విషయాలను గమనిస్తున్నారని అన్నారు. ములుగు మున్సిపాలిటీ మహిళా కౌన్సిలర్ల మీద ఇష్టానుసారంగా మాట్లాడితే ఊరుకునేది లేదు నోరు ఉంది కదాని ఏది పడితే అది మాట్లాడితే మున్సిపాలిటీ ప్రజలు తగిన గుణపాఠం బుద్ధి చెబుతారని, ఇకనైనా ఎవరి పనులు వారు చేసుకపోతే మంచిదని ములుగు మున్సిపాలిటీ మహిళా కౌన్సిలర్లుగా హెచ్చరిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో 2 వార్డు కౌన్సిలర్ కోయిల లక్ష్మి , 7వార్డు కౌన్సిలర్ బైకని సునీత ఓదెలు,15 వార్డు కౌన్సిలర్ రెసోజు పద్మ వేణు గోపాలచారి,17 వార్డు గోనెల భరత్ కుమార్,18వార్డు కౌన్సిలర్ బైకని అనూష సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక పోకడల 'వల'లో అతివలు.. మేలుకోక తప్పదు!

- రంగుల లోకం మహిళలను ఆకర్షిస్తుంది.
- మాయ వలలో చిక్కుకుని అణిచివేతకు గురి అవుతున్న మహిళలు.



**చెన్నారావుపేట మార్చి 7 (ప్రజా జ్యోతి)** మారుతున్న కాలంతో పాటు పుట్టుకొస్తున్న ఆధునిక ఆచారాలు, పద్ధతులు మహిళల ఎదుగుదలకు తోడ్పడుతున్నాయా లేక వారి ఆశయాలకు సంకెళ్లు వేస్తున్నాయా అన్నది నేడు చర్చనీయాంశంగా మారింది. సమాజంలో అడుగడుగునా ఎదురవుతున్న అసమానతలు, అడ్డుగోడలు మహిళా లోకాన్ని కలవరపెడుతున్నాయి. ఈ అంశంపై వంగపహాడ్‌కు చెందిన సామాజిక విశ్లేషకులు చెన్నారావుపేట అమినాబాద్ మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు సిలువేరు మహేందర్ తన అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ మహిళా లోకానికి మేలుకొలుపు పాడారు.అవకాశాల పేరుతో మహిళలను కేవలం ఆటబొమ్మలుగా చూస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. స్మార్ట్ ఫోన్ల మాయాజాలంలో బంధించి, అశ్లీల సాహిత్యం, విలువలు లేని పాటల వైపు మళ్లించడం వారి వ్యక్తిత్వానికే ముప్పుగా పరిణమించింది. క్షణికానందాల కోసం ఆరాటపడే కొందరు వ్యక్తులు, క్రూర జంతువుల వలె పంజాలు విసురుతూ ఆడజన్మను శాపంగా మార్చుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్నేహం పేరుతో షికారులు, ప్రేమ ముసుగులో పుకార్లు షికారు చేస్తున్నాయి. పార్కులు, హోటళ్ల చుట్టూ తిరుగుతూ చివరికి మోసపోయామని గ్రహించి న్యాయపోరాటాలు చేస్తున్న బాధితుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. ఎన్ని చట్టాలు వచ్చినా, ఎన్ని సర్వేలు జరిగినా క్షేత్రస్థాయిలో అణచివేత కొనసాగుతూనే ఉందని ఆయన పేర్కొన్నారు.నవీన పోకడలు, రంగుల లోకం మహిళలను ఆకర్షిస్తూనే వారిని అణచివేతకు గురిచేస్తున్నాయని, ఈ 'వల' నుండి బయటపడాలంటే మహిళలు మేల్కోవాలని పిలుపునిచ్చారు. చట్టాల మీద మాత్రమే ఆధారపడకుండా, సామాజిక విలువలను కాపాడుకుంటూ తమదైన శైలిలో చైతన్యవంతం కావాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

# దొంగ బంగారం గుప్తనిధుల తవ్వకాల గుసగుసలు

- ఏటూరు నాగారం మండలంలో సంచలనం
- ఆదాయానికి మించి ఆస్తుల ఆరోపణలు ?
- ఏసీబీ సోదాలు జరిపితే అసలు బాగోతం బయటపడుతుందంటున్న గ్రామ ప్రజలు



**ఏటూర్ నాగారం మార్చి 07 ప్రజా జ్యోతి** ఏటూరు నాగారం మండల కేంద్రంలో కొందరు వ్యక్తులు ఆదాయానికి మించి భారీగా ఆస్తులు కూడబెట్టారనే ఆరోపణలు ప్రస్తుతం స్థానికంగా తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. ఇటీవల కాలంలో కొందరి ఆస్తులు అనూహ్యంగా పెరిగాయని, దీనికి గుప్తనిధుల తవ్వకాలు మరియు దొంగ బంగారం వ్యవహారాలు కారణమై ఉండవచ్చనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. స్థానికుల సమాచారం ప్రకారం, రాత్రి వేళల్లో కొందరు వ్యక్తులు రహస్యంగా తవ్వకాలు నిర్వహిస్తున్నారనే ప్రచారం కూడా వినిపిస్తోంది. ఈ తవ్వకాల ద్వారా విలువైన బంగారం మరియు ఇతర పురాతన వస్తువులు బయటపడుతున్నాయనే. ఏటూర్ నాగారం తో పాటు ఇతర పట్టణ ప్రాంతాల్లో సైతం కోట్ల రూపాయల విలువ చేసే ఆస్తులు కొనుగోలు చేసినట్లు గుసగుసలు మండలంలో విస్తృతంగా వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారానికి సంబంధించి కొందరు వ్యక్తులు అక్రమంగా సంపాదించిన సంపదను తమ ఇళ్లలోనే కాకుండా బంధువుల ఇళ్లలో కూడా దాచిపెట్టినట్టు గ్రామ ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సంబంధిత అధికార యంత్రాంగం జోక్యం చేసుకుని సమగ్ర విచారణ జరిపించాలని స్థానికులు కోరుతున్నారు. ముఖ్యంగా ఏసీబీ అధికారులు వారి ఇళ్లతో పాటు బంధువుల ఇళ్లలో సోదాలు నిర్వహిస్తే దొంగ బంగారం, గుప్తనిధుల తవ్వకాల అసలు బాగోతం బయటపడే అవకాశముందని పలువురు బహిరంగంగానే వాపోతున్నారు. ప్రస్తుతం మండల కేంద్రంలో ఎక్కడ చూసినా ఇదే అంశం హాట్ టాపిక్‌గా మారింది. టీ దుకాణాలు, చౌరస్తాలు, పదిమంది గుమికూడిన ప్రదేశాల్లో దొంగ బంగారం – గుప్తనిధుల తవ్వకాలపై చర్చలు జోరుగా సాగుతున్నాయి. ఈ వ్యవహారం పై జిల్లా అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాలని, అవసరమైతే రెవెన్యూ, పోలీసు మరియు ఏసీబీ శాఖలతో కలిసి సమగ్ర దర్యాప్తు జరిపి నిజానిజాలు బయటపెట్టాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఆరోపణలు ఎంతవరకు నిజం? గుప్తనిధుల తవ్వకాల వెనుక అసలు కథ ఏమిటి? అధికారుల విచారణ తరువాతే స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# 99 రోజుల ప్రజా పాలనా ప్రగతి ప్రణాళికలో భాగంగా పరిశుభ్రత కార్యక్రమం

- అక్కరాజుపల్లి పాఠశాల ప్రాంగణంలో నిర్వహణ





**తరిగొప్పుల మర్చి 07 ప్రజాజ్యోతి :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 99 రోజుల ప్రజా పాలనా ప్రగతి ప్రణాళికలో భాగంగా అక్కరాజుపల్లి గ్రామంలోని పాఠశాల ప్రాంగణంలో పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తూ పాఠశాల ప్రాంగణం మరియు పరిసర ప్రాంతాలను శుభ్రపరిచి చెత్తను తొలగించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మంచినీళ్ల రాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక గ్రామాల అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో పరిశుభ్రతతో పాటు అభివృద్ధి పనులను వేగవంతం చేయడం లక్ష్యమని, ప్రజల సహకారంతో అక్కరాజుపల్లి గ్రామాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ,గ్రామ కార్యదర్శి రత్న ఉప సర్పంచ్ ఆకుల సురేష్, వార్డ్ సభ్యులు కందారపు సంపత్, బొగం అనూప్, పలుచని జ్యోతి, కారోబార్ అక్తర్ తో పాటు గ్రామ సిబ్బంది మరియు ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ భీమా చెక్కు అందజేత

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి ):** ములుగు నియోజకవర్గం గుర్రంపేట గ్రామపంచాయతీ చెందిన బానోత్ సారయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు.సారయ్య గతంలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ కలిగి ఉండడంతో ఆయన కుటుంబానికి సంస్థ నుండి మంజూరైన రూ.601800 చెక్కును శనివారం స్థానిక గ్రామ సర్పంచ్ కోడూరు రవి, ఉప సర్పంచ్ దామరుప్పుల సుధాకర్ చేతులమీదుగా అందజేశారు ఈ కార్యక్రమంలో శ్రీరామ్ సంస్థ డిజిఎం గంగుల సతీష్, వరంగల్ డివిజనల్ మేనేజర్ బండి వినయ్,ములుగు బ్రాంచ్ మేనేజర్ కుమార్, డిఓలు రాజు,జయమ్మ, రజిత,మల్లికార్జున్,నారాయణ,రాజేందర్,ఎస్ఓలు ఐలయ్య,రాజారాం,సుజాత, మమత,రాజప్రమీల,మనోహర్,సదానందం, ఎగ్జిక్యూటివ్ మేనేజర్స్, శ్రీకాంత్, కార్తీక్,గణేష్, నగేష్, భాస్కర్,మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

